

కరీంనగర్ వార

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 11, అక్టోబర్ 2026 16 పేజీలు



ఒక్కేసి పువ్వేసి చందమామ

ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ

రంగురంగుల పూలతో బతుకమ్మల పేర్పు..

మహిళల పూజలు.. జిల్లాలో పండుగ శోభ

పెద్దపల్లి, ప్రభాతవార్త: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయా లకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగకు అట్టహాసంగా శ్రీకారం చుట్టారు. పూలనే దైవ స్వరూపంగా భావించి ప్రకృతిని ఆరాధించే తెలంగాణ ఆడపడుచుల పండు గలో తొలి ఘట్టమైన ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఘనంగా జరిగాయి. పండుగ తొలిరోజు సందర్భం గా మహిళలు సంప్రదా యబద్ధంగా బతుకమ్మలను పేర్చి, గౌరీదేవిని భక్తిశ్రద్ధల తో పూజిం చారు. వివిధ రకాల రంగురంగుల పూలతో తీర్చిదిద్దిన బతుక మ్మలు చూపరులను ఆకట్టుకున్నాయి. పూల పరిమళాలు, మహిళల సందడి, పండుగ ఉత్సాహంతో జిల్లా కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది.





పూల పండుగ ఘనం..!

రైతంగ సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

వంట సాగుకై ఎస్ఆర్ఎస్పి విడుదల చేయాలని కోరిన రైతులు .. సీఎంకు తెలపగానే విడుదల చేయాలని ఉన్నతాధికారులకు ఆదేశాలు

ఎల్నినో ప్రభావంతో రైతులు జాగ్రత్తగా ఉండాలి

వచ్చే పంటలలోవరి సాగు చేయవద్దు ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలి : మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

8ప పేజీ



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: రైతాంగ సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రైతులు అడిగిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి ఎస్ఆర్ఎస్ నీరు విడుదల చేయాలని ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ డిసిసి అధ్యక్షులు నందయ్యతో కలిసి శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు.

ఉపాధి కల్పనలో జిల్లాకు ప్రథమ స్థానం

స్థిరమైన ఆస్తుల నిర్మాణంలో జిల్లా ముందం

ప్రజాప్రతినిధులు, అధికారులకు శిక్షణా పూర్తి

పక్కా వ్యూహంతో ముందుకు సాగుతున్న రామ్ జీఫి పనులు.. అద్భుత పనితీరుకు రాష్ట్ర అధికారుల శబాష్

సిరిసిల్ల బ్యూరో , ప్రభాతవార్త వీబీజీ రామ్ జీ కింద ఉపాధి హామీ పనులు కల్పనలో జిల్లా రాష్ట్రంలో ముందు స్థానంలో నిలిచింది. జిల్లా యంత్రాగాన్ని రాష్ట్ర అధికార యంత్రాంగం అభినందించింది. శాశ్వత ఆస్తుల కల్పన.. వనరుల సంరక్షణ పనులు చేయిస్తూ జిల్లా అధికార యంత్రంగా ముందుకు సాగుతోంది.



3లో

క్రీడాకారులు చికితను ఆదర్శంగా తీసుకోవాలి..

రెండు బంగారు పతకాలతో గుర్తింపు..

యువతను క్రీడల వైపు నడిపించాలి....

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి..

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణారావు



2లో

సుల్తానాబాద్, ప్రభాతవార్త: క్రీడాకారులు చికితను ఆదర్శంగా తీసుకొని క్రీడల్లో రాణించాలని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. రెండు బంగారు పతకాలు సాధించి రాష్ట్రానికి గుర్తింపు తీసుకొచ్చిన చికిత విజయాలు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడల వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు.

పూల పండుగకు శ్రీకారం..!

పెద్దపల్లిలో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ
రంగురంగుల పూలతో బతుకమ్మల పేర్పు..
మహిళల పూజలు.. జిల్లా కేంద్రంలో పండుగ శోభ

పెద్దపల్లి, ప్రభాతవార్త: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగకు అట్టహాసంగా శ్రీకారం చుట్టారు. పూలనే దైవ స్వరూపంగా భావించి ప్రకృతిని ఆరాధించే తెలంగాణ ఆడపడుచుల పండు గలో తొలి ఘట్టమైన ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఘనంగా జరిగాయి. పండుగ తొలిరోజు సందర్భం గా మహిళలు సంప్రదాయబద్ధంగా బతుకమ్మలను పేర్చి, గౌరీదేవిని భక్తిశ్రద్ధల తో పూజించారు. వివిధ రకాల రంగురంగుల పూలతో తీర్చిదిద్దిన బతుక మ్మలు చూపరులను ఆకట్టుకున్నాయి. పూల పరిమళాలు, మహిళల సందడి, పండుగ ఉత్సాహంతో జిల్లా కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది.

పూల పేర్పులో ప్రత్యేకత..

బతుకమ్మ పండుగలో పూలదే ప్రధాన పాత్ర. ప్రకృతిలో సహజంగా లభించే తంగేడు, గునుగు, బంతి, చామంతి తదితర పూలను సేకరించిన మహిళలు వాటిని అందంగా పేర్చి బతుకమ్మలను సిద్ధం చేశారు. రంగురంగుల పూలను వరుసలుగా అమర్చి, సంప్రదాయ పద్ధతుల్లో బతుకమ్మలను అలంకరించారు. పూల అందాలు, పేర్పులోని ప్రత్యేకత పండుగకు మరింత శోభను తీసుకొ చ్చాయి. ఇంటిల్లిపాది కలిసి బతుకమ్మలను సిద్ధం చేయడంతో ఇళ్ల వద్ద సందడి నెలకొంది. పూల సేకరణ నుంచి బతుకమ్మల పేర్పు వరకు మహిళలు చూపిన ఆసక్తి పండుగపై వారికున్న మమకారాన్ని చాటిచెప్పింది.

ప్రకృతిని ఆరాధించే పండుగ..

బతుకమ్మ కేవలం పూల పండుగ మాత్రమే కాదు.. తెలంగాణ ప్రజల జీవన విధానానికి, ప్రకృతితో మనిషికి ఉన్న విడదీయలేని అనుబంధానికి ప్రతీక. పూలలో దైవత్వాన్ని దర్శిస్తూ గౌరీదేవిని ఆరాధించడం ఈ పండుగ ప్రత్యేక త. ప్రకృతిలో విరివిగా లభించే పూలతో బతుకమ్మలను పేర్చి పూజిం చడం ద్వారా పర్యావరణ పరిరక్షణ, ప్రకృతి ఆరాధనలోని అంతరార్థాన్ని ఈ వేడుక లు చాటిచెబుతాయి. తెలంగాణ ఆడపడుచులు తరతరాలుగా కొనసాగిస్తున్న ఈ సంప్రదాయం నేటికీ అదే వైభవంతో కొనసాగుతోంది.

తొమ్మిది రోజుల పండుగకు తొలిరోజు..

బతుకమ్మ సంబురాలు ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై సద్దుల బతుక మ్మ వరకు వివిధ సంప్రదాయాల నడుమ కొనసాగనున్నాయి. ప్రతిరోజూ ప్రత్యేక నైవేద్యాలు, పూజలు, పూల అలంకరణలతో మహిళలు బతుకమ్మను కొలుస్తారు. పండుగ రోజుల్లో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఒకచోట



చేరడం, మహిళలు సంప్రదాయ వస్త్రధారణతో వేడుకల్లో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. పల్లె నుంచి పట్టణం వరకు బతుకమ్మ పాటలు, పూల సందడి తెలంగాణ సంస్కృతికి అద్దం పడతాయి.

సంప్రదాయాల పరిరక్షణకు ప్రతీక..

మారుతున్న కాలానికి అనుగుణంగా జీవనశైలిలో అనేక మార్పులు వచ్చిన ప్పటికీ తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగకు ఉన్న ప్రాధాన్యం ఏమాత్రం తగ్గడం లేదు. కొత్త తరానికి సంప్రదాయాలను పరిచయం చేస్తూ మహిళలు ఉత్సాహంగా ఈ వేడుకలను నిర్వహిస్తున్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరగ డంతో పండుగ సందడి మొదలైంది. రానున్న రోజుల్లోనూ బతుకమ్మ సంబు రాలు మరింత ఉత్సాహంగా కొనసాగనున్నాయి.

ఎన్టీపీసీలో ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు



ఎన్టీపీసీ, ప్రభాతవార్త: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతు కమ్మ పండుగ సంబరాలు ఎన్టీపీసీ పరిధి లోని వివిధ డివిజన్లలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఎంగిలిపూల బతుకమ్మ సందర్భంగా మహిళలు రంగు రంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదా యబద్ధంగా పూజలు నిర్వహిం చారు. అనంతరం బతుకమ్మల చుట్టూ చేరి సంప్రదాయ పాటలు పాడుతూ ఉ త్సాహంగా ఆడిపాడారు.పూల పండుగగా ప్రసిద్ధి చెంది న బతుకమ్మ వేడుకలు ఎన్టీపీసీ లో పండుగ వాతావరణాన్ని నింపాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే ఈ వేడుకల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు.

చీఫ్ ఎలక్షన్ కమిషనర్ తొలగించాలి

కాంగ్రెస్ సేవాదళ్ లక్ష పోస్ట్ కార్డు ఉద్యమం అభినందనీయం
రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త : కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి బోగోజీ ముకేష్ ఖన్నా ఆధ్వర్యంలో చీఫ్ ఎలక్షన్ కమిషనర్ కమీషనర్ జ్ఞానేష్ కుమార్ ను పదవి నుండి తొలగించాలని చేపట్టిన "లక్ష పోస్ట్ కార్డు ఉద్యమం" అభినందనీయమని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శనివారం మంత్రి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, డీసీసీ అధ్యక్షులు గాజాంగి నందయ్యాలతో కలిసిముఖేష్ ఖన్నా చేపట్టిన జగిత్యాలలో లక్ష పోస్ట్ కార్డు ఉద్యమన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... భారత రాష్ట్రపతికి లక్ష పోస్ట్ కార్డులను పంపించే వినూత్న కార్యక్రమాన్ని చేపట్టడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ ఆలోచన విధానాన్ని అమలు చేస్తున్న కేంద్ర ముఖ్య ఎన్నికల కమిషనర్ కమీషనర్ జ్ఞానేష్ కుమార్ ను తక్షణమే పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగం పౌరులకు కల్పించిన హక్కులను కేంద్ర ప్రభుత్వం హరిస్తోందని, బీజేపీ నాయకులు ఇప్పటికైనా కళ్లు తెరవాలని, లేనిపక్షంలో రాబోయే రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా ముఖేష్ ఖన్నా ను మంత్రి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ లు అభినందించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, పీసీసీ సభ్యులు గిరి నాగభూషణం, ఏఎంసీ చైర్మన్ నారాయణరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దామోదర్ రావు, రాయికల్ ఏఎంసీ చైర్మన్ రవీందర్ రావు,బాల ముకుందం,మైనారిటీ నాయకులు మన్సూర్ అలీ, ముజీబ్ భాయి, కాంగ్రెస్ సేవాదళ్ పట్టణ అధ్యక్షులు రాజేందర్, జిల్లా కార్యదర్శి భూషణం, మండల కార్యదర్శి రవి, ఉష, కోళ్ల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



శ్రీ సాయి సదన్ దివ్యాంగుల పాఠశాల విద్యార్థులకు బియ్యం నిత్యవసర సరుకులు వితరణ...



జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త; జమ్మికుంట పట్టణంలోని మారుతి నగర్ లో గల శ్రీసాయి సదన్ దివ్యాంగుల ప్రత్యేక పాఠశాల దివ్యాంగ విద్యార్థులకు శనివారం రోజున హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు జమ్మికుంట మండల కేంద్రంలోని శ్రీసాయి సదన్ దివ్యాంగుల ఆశ్రమం నందు ట్రస్టు నిర్వాహకులు సామాజిక కార్యకర్త గంగిశెట్టి జగదీశ్వర్ 50 కిలోల బియ్యాన్ని దివ్యాంగుల ఆశ్రమము నిర్వాహకులు బుచ్చి రాములు కు అందజేశారు.ఇదే విధంగా తోటి చిన్ననాటి స్నేహితుడు ఇనుగోల ప్రసాద్ రిటైర్డ్ టీచర్ పప్పు, ఆలుగడ్డలు, ఉల్లిగడ్డలు మొదలగు నిత్యవసర సరుకులను అందజేశారు.ఈ సందర్భంగా దివ్యాంగుల ఆశ్రమము నిర్వాహకులు సూత్రపు బుచ్చి రాములు మాట్లాడుతూ గంగిశెట్టి మధరమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు గతంలో కూడా ఈ ఆశ్రమంలోని విద్యార్థులకు దుప్పట్లు, బ్లాంకెట్స్ , టవల్స్, బియ్యము అందజేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మధురమ్మ ట్రస్ట్ వారు ప్రతినిత్యము సమాజంలో చేస్తున్నటువంటి సేవలను వెలగట్టలేమని తెలిపారు. 50 కిలోల బియ్యము ఈ ఆశ్రమానికి అందజేసినందుకు పాఠశాల నిర్వాహకులు బుచ్చి రాములు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇనుగాల ప్రసాద్ రిటైర్డ్ టీచర్, ఆశ్రమ ఉపాధ్యాయులు, దివ్యాంగ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. .



క్రీడాకారులు
చికితను ఆదర్శంగా తీసుకోవాలి..

రెండు బంగారు పతకాలతో రాష్ట్రానికి గుర్తింపు..
యువతను క్రీడల వైపు నడిపించాలి....
చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి..
ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణారావు

సుల్తానాబాద్, ప్రభాతవార్త: క్రీడాకారులు చికితను ఆదర్శంగా తీసుకొని క్రీడల్లో రాణించాలని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. రెండు బంగారు పతకాలు సాధించి రాష్ట్రానికి గుర్తింపు తీసుకొచ్చిన చికిత విజయాలు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడల వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆరో వార్డు కౌన్సిలర్, యువ నాయకుడు భాకం సాయికిరణ్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెద్దపల్లి నియోజకవర్గ స్థాయి సుల్తానాబాద్ ప్రీమియర్ లీగ్ (ఎస్పీఎల్) క్రికెట్ పోటీలు సీజన్2ను శనివారం విజయరమణారావు ప్రారంభించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి, లీగ్ లోగోను ఆవిష్కరించారు. అనంతరం టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయరమణారావు మాట్లాడుతూ.. క్రీడారంగ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి క్రీడలకు ప్రాధాన్యమిస్తూ ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో పుట్టి పెరిగిన చికిత అర్థిక ఇబ్బందులను అధిగమించి రెండు బంగారు పతకాలు సాధించడం అభినందనీయ మన్నారు. ఆమెను ఆదర్శంగా తీసుకొని యువ క్రీడాకారులు పట్టుదలతో సాధన చేయాలని సూచించారు. యువత చెడు మార్గాల్లో వెళ్లకుండా క్రీడలు దోహదపడతాయని, గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తి తో ముందుకు సాగాలని అన్నారు. సుల్తానాబాద్ ప్రాంతం క్రీడలకు పుట్టినిల్లుగా నిలుస్తోందని, యువతలో ప్రతిభను వెలికితీసేందుకు ప్రీమియర్ లీగ్ నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.కౌన్సిలర్ భాకం సాయికిరణ్ యాదవ్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే విజయరమణారావు సూచనల మేరకు యువతను క్రీడల వైపు ప్రోత్సహించేందుకు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గ స్థాయిలో పది జట్లు పోటీల్లో పాల్గొంటున్నాయని చెప్పారు. క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి విజయరమణారావుతోపాటు ప్రజాప్రతినిధులను సాయికిరణ్ యాద వ్ శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్లు బిరుదు రాధాకృష్ణ, నూగిళ్ల మల్లయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాశ్‌రావు, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అంతటి పుష్పలత, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలుక సతీష్, పట్టణ అధ్యక్షుడు అబ్బాయి గౌడ్, సింగిల్ విండో చైర్మన్ సామ రాజేశ్వ ర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు దుగ్యాల సంతోష్‌రావు, ఎలిగేడు సర్పంచ్ కప్పల ప్రవీణ్, కాట్నపల్లి సర్పంచ్ ఓగుల పూజా రాజేందర్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు రవీందర్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఘనంగా ఎంగిలిపూల బతకమ్మ వేడుకలు...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త; తెలంగాణ సంస్కృతికి సంప్రదాయాలకు ప్రతీక అయిన బతకమ్మ వేడుకలను జమ్మికుంట పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో శనివారం ఆడపడుచులు ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి వివిధ రకాల రంగు రంగుల పూలతో బతుకమ్మలు అందంగా పేర్చారు.అనంతరం బతకమ్మలను చేత పట్టుకొని ఆడుకోవడానికి పాలకవర్గాలు అధికారులు ఏర్పాటు చేసిన ప్రాంతాలలో బతుకమ్మలను పెట్టి మహిళలు వాటి చుట్టూ చేరి సంప్రదాయ బతకమ్మ పాటలు పాడుతూ ఆటపాటలతో ఉత్సాహంగా సందడి చేశారు.బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు ప్రకృతి ప్రేమకు పూల విశిష్టతకు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక. బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పాలకవర్గాలు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.



బతికొస్తుందనే ఆశతో...

మృతదేహానికి సీపీఆర్..!

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త: "ఆశకు చావు లేదు.. కానీ మనిషి ఆయుష్షుకు అంతం ఉంది" అన్నట్లుగా.. తమ కళ్లెదుటే విగతజీవిగా పడి ఉన్నా ఆమె తిరిగి బతికొస్తుందేమోనన్న ఆ కుటుంబ సభ్యుల ఆశ.. చివరికి అడియాసగానే మిగిలింది. దహన సంస్కారాలకు తీసుకెళ్తున్న సమయంలో మృతదేహంలో నాడి కొట్టుకుంటుందని భావించి, 108 వాహనాన్ని పిలిపించి చివరి ప్రయత్నం చేసిన ఒక హృదయవిదారక ఘటన హుజూరాబాద్ పట్టణంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... హుజూరాబాద్ పట్టణంలోని ఏకలవ్య నగర్ కు చెందిన కుతాడి సరిత (30) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది. ఆమెకు భర్త బిక్షపతి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆమె మృతితో కన్నీరుమున్నీరైన కుటుంబ సభ్యులు, బంధువులు దహన సంస్కారాల కోసం పాడెను సిద్ధం చేసి స్మశానవాటికకు బయలుదేరారు. ఆచార వ్యవహారాల్లో భాగంగా మార్గమధ్యంలో ఖిదింపుడు కళ్లంఖి వద్ద పాడెను దించి ఆమెను చివరిసారిగా పేరుపెట్టి పిలిచారు. ఆ సమయంలో ఆమె నాడి కొట్టు కుంటున్నట్లుగా కుటుంబ సభ్యుల కు అనిపించింది. తమ మనిషి బతికే ఉందేమోనన్న ఆత్రుత, ఆశతో వెంటనే 108 అంబు లెన్స్ కు సమాచారం అందిం చారు. హుటాహుటిన అక్కడికి చేరుకున్న 108 సిబ్బంది.. మృతదేహానికి పల్స్ ఆక్సిమీటర్ తదితర పరీక్షలు నిర్వహించారు. చివరికి సీపీఆర్ సైతం చేసి, ఆమె అప్పటికే ప్రాణాలు విడిచినట్లు ధృవీకరించారు. దీంతో చిగురిం చిన ఆశ కాస్తా ఆవిరైపోవడంతో కుటుంబ సభ్యులు మరోసారి కన్నీరుమున్నీరుగా విలపించారు. బరువెక్కిన హృదయాలతో బాధ



ను దిగమింగుతూ ఆమెకు అంత్యక్రియలు పూర్తి చేశారు.



ఉపాధి కల్పనలో జిల్లాకు ప్రథమ స్థానం....

స్థిరమైన ఆస్తుల నిర్మాణంలో జిల్లా ముందం

ప్రజాప్రతినిధులు, అధికారులకు శిక్షణా కార్యక్రమాలు పూర్తి

పక్కా వ్యూహంతో ముందుకు సాగుతున్న ఖివీబీజీ రామ్ జీఖి పనులు

జూలై నుండి 4.02 లక్షల పని దినాల సాధ

అద్భుత పనితీరుకు రాష్ట్ర అధికారుల శాబాష్

సిరిసిల్ల బ్యూరో , ప్రభాతవార్త వీబీజీ రామ్ జీ కింద ఉపాధి హామీ పనులు కల్పనలో జిల్లా రాష్ట్రంలో ముందు స్థానంలో నిలిచింది. జిల్లా యంత్రాంగాన్ని రాష్ట్ర అధికార యంత్రాంగం అభినందించింది. శాశ్వత ఆస్తుల కల్పన.. వనరుల సంరక్షణ పనులు చేయిస్తూ జిల్లా అధికార యంత్రంగా ముందుకు సాగుతోంది.

విస్తృతంగా ఉపాధి హామీ పనులు

వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో వికసిత్ భారత్-గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవక మిషన్(వీ బీ జీ రామ్ జీ) కార్యక్రమం కింద పనులను విస్తృతంగా చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది.

ఇప్పటికే శిక్షణ..

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశాల మేరకు ఉపాధి పనులపై జిల్లాలోని ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు ఇప్పటికే శిక్షణ ఇచ్చారు. జిల్లా వ్యాప్తంగా పనులు గుర్తించి.. చేయిస్తున్నారు.

గొర్రెల షెడ్ల నిర్మాణం, కంపోస్టు షెడ్ల నిర్మాణం..

రాష్ట్ర ప్రభుత్వం మొత్తం 378 పనులు గుర్తించింది. రాష్ట్రంలోని ఆయా జిల్లాలకు అనువైన.. అలాగే కూలీలకు ఉపాధి కల్పించే పనులను అధికార యంత్రాంగం చేపడుతుంది. ప్రతి కూలీకి 125 పని కల్పించేలా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తున్నారు అధికారులు. చెరువుల్లో పూడిక తీత, మట్టి రోడ్ల నిర్మాణం, ఫిష్ పాండ్స్, అటవీ భూముల్లో కందకాల నిర్మాణం, మొక్కలు నాటడం, సంరక్షించడం, అటవీ భూముల్లో మొక్కలు నాటడం, పశువులు, గొర్రెల షెడ్ల నిర్మాణం, కంపోస్టు షెడ్ల నిర్మాణం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన పనులు, కమ్యూనిటీ హాళ్లు, గ్రామీణ ప్రాంతాల్లో శాశ్వత ఆస్తుల కల్పనకు ప్రాధాన్య ఇస్తూ ముందుకు వెళ్తున్నారు. పొలాల కాలువల శుభ్రత, సాగునీటి కాలువల మరమ్మతు లాంటి శ్రమ ఆధారిత పనులను గుర్తించి చేయిస్తున్నారు. ప్రతి 40 మంది కూలీలకు ఒక మేట్ ను నియమించి, మొబైల్ ఫోన్ ద్వారా హాజరు నమోదు చేసేలా చర్యలు చేపట్టింది.

మరింత పెంచేందుకు చర్యలు

జిల్లాలో మొత్తం 260 గ్రామ పంచాయతీలు ఉండగా, మొత్తం 98 వేల జాబ్ కార్డులు ఉన్నాయి. ప్రతి రోజు 32, 148 మంది కూలీలు పనులకు హాజరవుతున్నారు. ఈ సంఖ్యను మరింత పెంచేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ ఏడాది జూలై ఒకటో తేదీ నుంచి అక్టోబర్ 09వ తేదీ వరకు 4,02,360 పని దినాలు కల్పించడం జరిగింది.

తెలంగాణ జలసిరి పనులు

వాన నీటి సంరక్షణ, భూ గర్భ జలాల వృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ జలసిరి పథకం కింద పనులు చేయిస్తుంది. జిల్లాలో 210 ఫామ్ పాండ్స్, 1769 మ్యాజిక్ సోక్ పిట్స్, 91 సామూహిక ఇంకుడు గుంతలు, 464 బోర్ వెల్ రీచార్జ్ గుంతల పనులు పురోగతిలో ఉన్నాయి.

రాష్ట్ర స్థాయి అధికారుల అభినందన

జిల్లాలో ఒక్కో గ్రామ పంచాయతీ నుంచి సగటున 45 మంది కూలీలు ఉపాది పనులకు హాజరవుతున్నారు. ఈ సంఖ్య రాష్ట్రంలోనే అత్యధికం. ఉపాధి కల్పనలో ముందున్న జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులను రాష్ట్ర స్థాయి అధికారులు అభినందించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో ఉపాధి హామీ కింద వేతనాలకు రూ.12 కోట్ల 90 లక్షలు ఇవ్వగా, మెటీరియల్ కోసం 76 లక్షల రూపాయలు కేటాయించారు. మెటీరియల్ కోసం ఇంకా 7 కోట్ల 37 లక్షల ఖర్చు చేయాల్సి ఉంది.

కూలీలకు పని కల్పించేలా ప్రణాళిక

గరిమ అగ్రవాల్, జిల్లా కలెక్టర్

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో వీబీ జీ రామ్ జీ కింద కూలీలకు పనులు కల్పించేలా ప్రణాళిక సిద్ధం చేశాము. ఇందులో భాగంగా ఇప్పటికే సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు తమ ప్రాంతంలో అనువైన పనులు చేయించడంపై శిక్షణ ఇప్పించాం. పనులకు కూలీలు భారీ సంఖ్యలో వస్తున్నారు. రాష్ట్రంలో జిల్లా ప్రథమ స్థానంలో నిలవడం చాలా సంతోషం. ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్తాం.

మద్యం తాగి వాహనం నడిపితే కఠిన చర్యలు ఎస్సై రామ్మోహన్

ప్రభాత వార్త కోనరావుపేట కోనరావుపేట మండలం వెంకట్రావుపేట గ్రామంలో ఎస్సై రామ్మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు డ్రంక్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులను తనిఖీ చేస్తూ మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉందని తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, రహదారి భద్రతకు ప్రాధాన్యమివ్వాలని ఎస్సై సూచించారు.



చందుర్తి మండలం లో సద్దుల బతుకమ్మ వేడుకలు

చందుర్తి: ప్రభాతవార్త చందుర్తి మండలం లో సద్దుల బతుకమ్మ వేడుకలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అమావాస్య రోజు నుండి తొమ్మిది రోజులపాటు బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుగుతాయి. మహిళలు బతుకమ్మలను అందంగా పేర్చి వీధుల్లో పెట్టి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.... బంగారు బతుకమ్మ ఉయ్యాలో... అంటూ పాటలు పాడుతూ ఆటలు ఆడారు. ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలతో పల్లెల్లో పండుగ వాతావరణం శోభ సంతరించింది. బతుకమ్మ ఆటలు ఆడిన అనంతరం బతుకమ్మలను స్థానిక చెరువుల్లో. కుంటల్లో నిమజ్జనం చేశారు. అనంతరం మహిళలు ఒకరికొకరు సత్తి పిండిని పంచి వాయినం ఇచ్చుపుచ్చుకున్నారు.



నేరాలు-దారుణాలు

ఉరివేసుకోని పదవ తరగతి విద్యార్థిని ఆత్మహత్య

లింగంపేటలో విషాదం

చందుర్తి: ప్రభాతవార్త : చందుర్తి మండలంలోని లింగంపేట గ్రామానికి చెందిన ఖుషి వైష్ణవి అలియాస్ గౌతమి (16) అనే విద్యార్థిని శనివారం ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. వైష్ణవి రుద్రంగిలోని ఒక ప్రైవేటు పాఠశాలలో పదో తరగతి చదువుతోంది. చిన్న వయసులోనే ఆమె బలవన్మరణానికి పాల్పడటం స్థానికంగా పలు అనుమానాలకు తావిస్తోంది. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని విచారణ చేపట్టారు. రుద్రంగి మండలం మానాల లో చెందిన హనుమాన్ తండా కు చెందిన వ్యక్తి వేధింపులతోనే వైష్ణవి ఆత్మహత్యకు పాల్పడిందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వేములవాడ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైష్ణవి మృతితో గ్రామంలో తీవ్ర ఛాయలు అలుముకున్నాయి. విద్యార్థిని మృతితో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. వైష్ణవి తండ్రి జలంధర్ రెండు సంవత్సరాల క్రితం ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వైష్ణవి తల్లి స్రవంతి. సోదరుడు చరణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. విద్యార్థిని వైష్ణవి ఆత్మహత్యకు ముందు సొసైడ్ నోట్ రాసి ఈ ఆఘాత్యానికి ఒడికట్టినట్లు తెలిసింది.



రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

బోయిన్‌పల్లి ప్రభాత వార్త బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొదురుపాక బ్రిడ్జి ఎక్కే రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో నాగ శేఖర్ (29) అనే ఆటో డ్రైవర్ మృతి చెందాడు. పోలీసుల వివరాల ప్రకారం, మృతుడు నాగ శేఖర్ వేములవాడకు చెందిన ఎండి సోహెల్‌కు సంబంధించిన ఆటోను నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో శనివారం ఉదయం సుమారు 9 గంటలకు మరో ఆటో కొనుగోలు చేసేందుకు తన యజమాని సోహెల్‌తో కలిసి వెంకట్రావుపల్లి గ్రామానికి వెళ్లాడు. తిరిగి వస్తున్న సమయంలో ఎం.డి. సోహెల్ ఆటో నంబర్ ఏపీ 01 డబ్ల్యూ 6586 ముందుగా, నాగ శేఖర్ ఆటో నంబర్ ఏపీ15 వై 6316 వెనుకగా వస్తున్నాయి. మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో కొదురుపాక రింగ్ రోడ్డు దాటి బ్రిడ్జి ఎక్కే రహదారిపై ఎండి సోహెల్ ఎలాంటి సిగ్నల్ ఇవ్వకుండా అకస్మాత్తుగా బ్రేకులు వేయడంతో వెనుక వస్తున్న నాగ శేఖర్ నడుపుతున్న ఆటో ముందున్న ఆటోను ఢీకొని కుడివైపున పల్టీ కొట్టి ఆటో ముందు అద్దం పగిలి, నాగ శేఖర్ మెడ కుడివైపు తీవ్ర గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు మృతుడి భార్య నాగ అనిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బోయినపల్లి ఎస్సై ఎన్ రమాకాంత్ తెలిపారు.

పాముకాటుతో వృద్ధురాలు మృతి

జూలపల్లి,ప్రభాతవార్త: పాముకాటుతో వృద్ధురాలు మృతి చెందిన ఘటన జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసు వారు తెలిపిన వివరాల ప్రకారం జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామానికి చెందిన కొత్తపల్లి భాగ్యలక్ష్మి (71), భర్త:మల్లేశం,కులం: వైశ్య ,ఈ మేరకు శనివారం రోజున మధ్యాహ్నం 2:30 గంటల సమయంలో కొత్తపల్లి భాగ్యలక్ష్మి ఇల్లు శుభ్రం చేసి చెత్తను ఇంటి వెనకాల పడేయడానికి వెళ్ళగా అక్కడ ప్రమాదవశాత్తు పాము కాటు వేయగా గట్టిగా అరవడంతో, వెంటనే భర్త,కుటుంబ సభ్యులు వెళ్ళి చూడగా అక్కడ నాగు పాము కనపడగా దానిని చంపి, ఆమెను చికిత్స నిమిత్తం జూలపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో చనిపోయిందని మృతురాలు యొక్క భర్త అయిన కొత్తపల్లి మల్లేశం, 75 సంవత్సరాలు, వైశ్య అను అతడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దరఖాస్తు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడమైనదని జూలపల్లి ఎస్సై బి. మల్లేష్ తెలిపారు.

రైతుల కోసం శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేయాలి

చివరికి తడికి నీరు విడుదల చేయండి
రాష్ట్ర భారీ మధ్యతరహా నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కోరిన జువ్వాడి నర్సింగరావు

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల నియోజకవర్గంలో చివరి తడికి నీరు లేక పంటలు ఎండిపోతున్న విషయాన్ని రైతులు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు దృష్టికి తీసుకెళ్లగా ఇట్టి విషయాన్ని జువ్వాడి నర్సింగరావు రాష్ట్ర భారీ మధ్యతరహా నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డికి శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ నుండి 10 టీఎంసీల నీటిని విడుదల చేసి కోరుట్ల నియోజకవర్గ రైతులకు చివరి తడికి నీరు అందిచాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు జువ్వాడి నర్సింగరావు తెలిపారు. అనంతరం జువ్వాడి



నర్సింగరావు మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలం పంటలకు శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు నుండి నీటిని శనివారం విడుదల చేయడం జరిగిందని, ఎలినోవా ప్రభావంతో సాగునీరు సమస్య ఎదుర్కొంటున్న రైతులకు ప్రస్తుత తరుణంలో పంటలకు ఎలాగైనా కాపాడాలన్నారు. దృఢ సంకల్పంతో జువ్వాడి నర్సింగరావు కోరిక మేరకు ప్రాజెక్టు ద్వారా నీటిని విడుదల చేయడం జరిగిందని, పంటలు చేతికి వచ్చేంత వరకు తమ ప్రయత్నాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని జువ్వాడి నర్సింగరావు కోరారు

పిఆర్బిఎం కళాశాలలో బతుకమ్మ సంబురాలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

పట్టణంలోని పిఆర్బిఎం కళాశాలలో విద్యార్థినులు బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. శనివారం దసరా సెలవుల ముందర పరీక్షల అనంతరం ప్రతీ సంవత్సరం ముందస్తు బతుకమ్మ సంబరాలను విద్యార్థినిలు సాంప్రదాయ బద్దమైన దుస్తుల వేషధారణలో కళాశాల ఆవరణలో కరస్పాండెంట్ పోతని ప్రవీణ్ కుమార్, ఉపన్యాసక బృందం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని కళాశాల విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయబద్ధంగా వేడుకల్లో పాల్గొన్నారు. విద్యార్థినుల ఆటపాటలు, సాంస్కృతిక నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతి ఆరాధనకు, సామాజిక ఐక్యతకు ప్రతీక అని పేర్కొన్నారు. మన



సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. విద్య అంటే కేవలం పుస్తకాలకే పరిమితం కాదని, విద్యార్థుల్లో విద్యతో పాటు నైతిక విలువలు, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, సంస్కృతిపై గౌరవం పెంపొందించడమే తమ కళాశాల లక్ష్యమని తెలిపారు. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో ఐక్యతను, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు, ఉపన్యాసకులు, కళాశాల సిబ్బంది

కోరుట్లలో ఘనంగా అన్నపూర్ణ అమావాస్య అన్నప్రసాద వితరణ సేవ సుమారు 800 మందికి అన్నప్రసాదం

కోరుట్ల, ప్రభాతవార్త :

సనాతన ధర్మ ప్రచార సమితి వారి అన్నపూర్ణ అమావాస్య అన్న ప్రసాద వితరణ సేవ ఆధ్వర్యంలో కొత్త బస్ స్టాండ్ ఆవరణలో శనివారం అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన అన్నపూర్ణ అమావాస్య అన్నప్రసాద వితరణ సేవ భక్తిశ్రద్ధలతో విజయవంతంగా జరిగింది. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ పాల్గొనగా, శ్రీ కృష్ణ శర్మ వైదిక నిర్వహణలో ముందుగా సామూహిక గోపూజ, అన్నపూర్ణ మాత పూజ సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టగా సుమారు 800 మంది అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కోరుట్ల పట్టణంలో ప్రతి అమావాస్య నాడు పితృదేవతల ప్రీత్యర్థం, లోకకల్యాణం కోసం అన్నపూర్ణ అమావాస్య అన్నప్రసాద వితరణ వాట్సాప్ గ్రూప్ సభ్యుల సహకారంతో సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో గత 15 నెలలుగా నిరంతరాయంగా ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో మరో విశేషంగా పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించారు. అన్నప్రసాద వితరణకు స్టీల్ ప్లేట్లు, స్టీల్ గ్లాసులు మాత్రమే ఉపయోగించి పర్యావరణ హితమైన సందేశాన్ని సమాజానికి అందించారు.కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి ప్రధాన కార్యదర్శి



బట్టు హరికృష్ణ, కోశాధికారి రేగుంట రాజారాం, అన్నపూర్ణ అమావాస్య ప్రోగ్రాం కమిటీ చైర్మన్ వనపర్తి చంద్ర మోహన్, కన్వీనర్ గంప శివ కుమార్, ట్రెజరర్ మంచాల రమేష్ , పట్టణ ఆర్య వైశ్యసంఘం అధ్యక్షులు పడిగల శ్రీనివాస్, అన్నపూర్ణ, అమావాస్య అన్న ప్రసాద సేవ కమిటీ సభ్యులు అందె శివ ప్రసాద్, పల్లెర్ల మహేందర్, కంటం సదాశివ, కొండ బత్తిని అనంత కృష్ణ ప్రసాద్, ఆధ్యాత్మిక సేవకులు రాచమడుగు శ్రీనివాస్ రావ్, ముక్క దామోదర్,కొత్త గణేష్ , కుందారపు మహేందర్,ఆడెపు వినోద్, అల్లాడి మహేష్ ,ఏనుగందుల రాజేంద్ర ప్రసాద్, తాటికొండ కృష్ణ ప్రహ్లాద్ తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్లలో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వాడవాడలా పూల సింగిడి

బతుకమ్మ ఘాట్ వద్ద వెల్లివిరిసిన సంబురం

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త :

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబురాలు శనివారం ఎంగిలిపూల వేడుకతో ఘనంగా ప్రారంభమయ్యాయి. తొమ్మిది రోజుల పాటు సాగే ఈ పూల జాతరకు జిల్లా కేంద్రమైన సిరిసిల్లతో పాటు పరిసర ప్రాంతాల్లో తొలిరోజే విశేష స్పందన లభించింది. పల్లె, పట్టణం అన్న తేడా లేకుండా వాడవాడలా పండుగ శోభ ఉట్టిపడింది.తీరొక్క పూలతో తీర్చిదిద్ది...ప్రకృతిని ఆరాధించే విశిష్ట పర్వదినం కావడంతో మహిళలు, యువతులు ఉదయాన్నే తీరొక్క పూల సేకరణలో నిమగ్నమయ్యారు. తంగేడు, గునుగు, బంతి, చామంతి వంటి వర్ణరంజిత పూలను పళ్లాల్లో అందంగా పేర్చి, శిఖరాన గౌరమ్మను ప్రతిష్ఠించి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. సాయంత్రం వేళల్లో నూతన వస్త్రాలు ధరించి, బతుకమ్మలను నెత్తినెత్తుకుని కూడళ్ల వద్దకు తరలివచ్చారు. చప్పట్ల తాళాలు, పల్లె పదాల మేళవింపుతో ఆడిపాడటంతో కాలనీలన్నీ సాంస్కృతిక పరిమళాలను వెదజల్లాయి.బతుకమ్మ ఘాట్ వద్ద సందడిసిరిసిల్ల పట్టణంలో వాడవాడలా ఆటపాటలు సాగగా, ప్రధాన వేడుకలకు బతుకమ్మ ఘాట్ వేదికైంది. మహిళలు పెద్ద సంఖ్యలో ఘాట్ వద్దకు చేరుకోవడంతో



ప్రాంగణమంతా పూల వనంగా మారింది. గౌరమ్మకు నైవేద్యాలు సమర్పించి, భక్తిభావంతో బతుకమ్మలను నీటిలో నిమజ్జనం చేశారు. అనంతరం ఒకరికొకరు వాయనాలు ఇచ్చుపుచ్చుకుంటూ ఆత్మీయతను చాటుకున్నారు. తెలంగాణ ఆడపడుచుల ఐక్యతకు, ప్రకృతి ప్రేమకు అద్దం పడుతూ తొలిరోజు వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో ముగిశాయి.

కోరుట్ల వార్త



మాస్టో జూనియర్ కళాశాల లో ముందస్తు బతుకమ్మ సంబరాలు

కోరుట్ల ఆర్బన్, ప్రభాతవార్త :

పట్టణంలోని మాస్టో జూనియర్ కళాశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినిలు బతుకమ్మలను అందంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినుల నృత్యాలు, ఆటపాటలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఆకుల రాజేష్, ఉపన్యాసక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సన్మానం



కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :

కోరుట్ల మండలం లోని అలీ ఫౌండేషన్ కోరుట్ల ఆధ్వర్యం లో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా పట్టణంలోని కింగ్స్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో 202526 సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించినా ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్, ఇంటర్మీడియట్ విద్యార్థులను ఘనంగా సన్మానించారు. పట్టణంలో ప్రముఖ రంగాలలో ఉన్నటు వంటి ఉత్తమ ప్రభుత్వ ఉపాధ్యాయురాలు, ఉత్తమ వైద్యుడు, ఉత్తమ అధికారి, ఉత్తమ ఇమామ్,ఉత్తమ మోజన్, ఉత్తమ ఇస్లామిక్ ఉపాధ్యాయురాలను సైతం అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెమోంటో, శాలువా, అవార్డు, నగదు బహుమతులతో ఘనంగా సన్మానించారు. జరిగింది. ఈ కార్యక్రమం లో అలీ ఫౌండేషన్ కోరుట్ల అధ్యక్షులు ఎండీ మసూద్ అలీ, అక్బర్, చీఫ్ ప్యాట్రాన్ ఎండీ ఇక్బాల్ అలీ, ప్రధాన కార్యదర్శి ఎండి యూసుఫ్ అలీ, మోలానా అహ్మద్ అబ్దుల్లా ఖాస్మీ , నజీబుద్దీన్, ఆరిఫ్ అలీ, ముఫ్తీ ఇమ్రాన్, ముఫ్తీ జమీర్ అలీ సబీలీ, షేక్ సాబీర్, ఎండీ నసీమ్ సార్, నజాముద్దీన్ జాహెద్,ఆసిఫ్ ఖాన్, డాక్టర్ సిద్ధిక్ అలీ, అబ్దుల్ ఖయ్యూమ్, ఇస్మాయిల్ సాజిద్, నసీర్, ఫసియుద్దీన్, అబ్దుల్ రబ్,ఎండి అబిద్, మహమ్మద్ మజీద్ లెక్చరర్ తదితరులు పాల్గొన్నారు.

దసరా శరన్నవరాత్రుల ఉత్సవాలకు ముస్తాబైన శ్రీ వేంకటేశ్వరాలయం

కోరుట్ల, ప్రభాతవార్త :



పట్టణంలోని అతి పురాతనమైన ఆలయం శ్రీ వెంకటేశ్వర ఆలయం విద్యుత్ కాంతుల మధ్య దసరా శరన్నవరాత్రుల ఉత్సవాలకు ముస్తాబైంది. నేటి నుంచి ఈ నెల 20 మంగళవారం వరకు దసరా ఉత్సవాలు ఆలయంలో అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వేడుకలకు వచ్చే భక్తులకు ఆలయంలో ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఈ వేడుకల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరుతున్నామన్నారు. అనంతరం ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో విక్రమ్ గౌడ్, జూనియర్ అసిస్టెంట్ నరసయ్య, ఆలయ చైర్మన్ యతిరాజం నర్సయ్య, ధర్మకర్తలు నేతి శ్రీనివాస్, కటుకం దివాకర్, కోట గంగాధర్, గోడికే రాములు, చిలువేరి విజయ్, చిట్యాల పద్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు

దుర్గా నవరాత్రి ఉత్సవాలు దసరా పండగకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

మండప నిర్వాహకులు వివరాలను నమోదు చేసుకుని పోలీసు వారికి సహకరించాలి... : ఎస్పి అశోక్ కుమార్



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: దుర్గా నవరాత్రి ఉత్సవాలు, విజయదశమి (దసరా) పండుగను ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో భక్తిశ్రద్ధలతో జరుపుకునేలా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, తెలిపారు.జిల్లాలో దుర్గా దేవి మండపాలు, దేవాలయాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించే ప్రాంతాలు, రావణ దహనం జరిగే ప్రదేశాలు, ప్రజలు అధికంగా గుమిగూడే ప్రాంతాల వద్ద అవసరమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకుం టామని పేర్కొన్నారు. సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు చేపడతామని తెలిపారు. దుర్గా దేవి మండపాలు ఏర్పాటు చేసే వారికి జగిత్యాల జిల్లా పోలీసు వారి విజ్ఞప్తి .భద్రత, బందోబస్తు కొరకే ఆన్లైన్ నమోదు విధానం. మండప నిర్వాహకులు పోలీసు శాఖ వారు రూపొందించిన పోర్టల్ ద్వారా వివరాలను నమోదు చేసుకుని పోలీసు వారికి సహకరించాలి. మండపాలను ప్రజా రవాణాకు, ఎమర్జెన్సీ వాహనాలు వెళ్లడానికి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి. మండపాలకు పూర్తి బాధ్యత మండపాల నిర్వాహకులదే, ప్రతి మండపాల వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. మండపంలో 24 గంటలు 4గురు వాలంటరీ ఉండే విధంగా నిర్వాహకులు తగు చర్యలు తీసుకోవాలి. మండపాల వద్ద అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్తతో, ఫైర్ ఎక్స్టింగ్ షేర్ డ్రమ్ములల్లో నీరు, ఇసుకను ఏర్పాటు చేసుకోవాలి. మండపాలకు వచ్చే భక్తుల సందర్శన దృష్టిలో ఉంచుకొని భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటరీలను నియమించాలి. మండపాల్లో మరియు శోభాయాత్రలో ఎట్టి పరిస్థితుల్లో డీజే లను ఏర్పాటు చేయరాదు. మండపాల్లో ఏదైనా అనుమా నాస్పద బ్యాగులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లయితే తక్షణమే డయల్ 112, లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి. . మండపాల వద్ద నిర్వహించే సాంస్క ృతిక కార్యక్రమాలు, ఇతర కార్యక్రమ లు నిర్వహించేటప్పుడు పోలీసు వారికి ముందుగానే తెలియప రచాలి. త ద్వారా మండపాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు అవాంఛనీయ సంఘటనలు జరుగుకుండా పోలీస్ శాఖ చూసుకోవడం జరుగుతుంది. మహిళల రక్షణకు మొదటి ప్రాధాన్యతను ఇచ్చే పోలీస్ శాఖ మండపల వద్ద, శోభాయాత్రలో మహిళలకు, పిల్లలకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు. పోలీసు వారు సూచించిన పై నియమాలను మరియు నిబంధనలను పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో నవరాత్రులు జరగడానికి పోలీసు వారికి సహకరించవలసిందిగా మనవి.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు చలిగల్ విద్యార్థి భలే శ్రీకృష్ణ ఎంపిక

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల మండలం రూరల్ చలిగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి భలే శ్రీకృష్ణ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు.ఇటీవల కోరుట్ల మినీ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో శ్రీకృష్ణ అద్భుత ప్రతిభ కనబరిచి విజయం సాధించారు.దీంతో ఆసిఫాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి అండర్14 అథ్లెటిక్స్ పోటీలలో జగిత్యాల జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించనున్నట్లు పాఠశాల పీడీ వెంకటలక్ష్మి తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన శ్రీకృష్ణను అభినందిస్తూ పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపా ధ్యాయులు చంద్రశేఖర్,చలిగల్ గ్రామ సర్పంచ్ జున్ను రాజేందర్,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ నీరటి సుకన్య,పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు శ్రీకృష్ణను పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీకృష్ణ రాష్ట్రస్థాయి పోటీల్లోనూ విజయం సాధించి పాఠశాలకు,జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.



పూల జాతర షురూ..

వేములవాడ వాకిళ్లలో బతుకమ్మ సందడి..
ఆడపడుచుల ఆటపాటలతో మారుమోగిన వీధులు..
తీరొక్క పూలతో కొలువుదీరిన బతుకమ్మలు..
సంప్రదాయ దుస్తుల్లో మహిళల కోలాహలం..
ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైన 7 రోజుల పూల పండుగ..

వేములవాడ ప్రభాతవార్త: తెలంగాణ సంస్క ృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేములవాడలో శనివారం ఘనంగా ప్రారంభమైంది. ఎంగిలిపూల బతుకమ్మతో 7 రోజుల బతుకమ్మ సంబరాలు ప్రారంభం కావడంతో పట్టణంలోని వాడవాడలా పండుగ వాతావరణం నెలకొంది. ఆడపడుచులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మలను పేర్చి, పాటలు పాడుతూ ఆటపాటలతో సందడి చేశారు.మహిళలు తమ ఇళ్ల వద్ద, వీధుల్లో, కాలనీల్లో బతుకమ్మలను అందంగా పేర్చి ప్రత్యేకంగా అలంకరించారు. తంగేడు, గునుగు, బంతి, చామంతి తదితర రంగురంగుల పూలతో తీర్చిదిద్దిన బతుకమ్మలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఒక్కో ఇంటి నుంచి ఒక్కో బతుకమ్మ బయటకు రావడంతో వేములవాడ వీధులు పూలతో నిండిపోయాయి.ఆటపాటలతో మారుమోగిన వాకిళ్లబతుకమ్మలను మధ్యలో ఉంచి మహిళలు వాటి చుట్టూ చేరి సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ చప్పట్లు కొడుతూ ఉత్సాహంగా ఆడారు. వయసుతో సంబంధం లేకుండా చిన్నారుల నుంచి వృద్ధ మహిళల వరకు వేడుకల్లో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. యువతులు సంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మ వేడుకల్లో పాల్గొని సందడి చేశారు. మహిళలు బతుకమ్మలతో కలిసి ఫొటోలు దిగుతూ ఆనందాన్ని పంచుకున్నారు. పలుచోట్ల చిన్నారులు సైతం బతుకమ్మ పాటలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ సందడి చేశారు. దీంతో కాలనీలు, వీధుల్లో పండుగ శోభ వెల్లివిరిసింది.


సంప్రదాయానికి ప్రతీకగా బతుకమ్మ

బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతితో ఉన్న అనుబంధానికి ప్రతీకగా నిలుస్తోంది. పూలను సేకరించి వాటితో బతుకమ్మలను పేర్చడం, వాటి చుట్టూ తిరుగుతూ పాటలు పాడటం తరతరాలుగా కొనసాగుతున్న తెలంగాణ సంప్రదాయం. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు ఒకచోట చేరి పండుగను జరుపుకోవడంతో సామాజిక అనుబంధాలు మరింత బలపడుతున్నాయి.వేములవాడలో కూడా బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో ఒకచోట చేరి తమ సంప్రదాయాన్ని చాటుకున్నారు. పూల పరిమళం, బతుకమ్మ పాటలు, మహిళల సందడి కలగలిసి పట్టణమంతా పండుగ కళను సంతరించుకుంది.

ఓదెలలో రూ.26 లక్షలతో అభివృద్ధి పనులు

బతుకమ్మ ఘాట్, గ్రామపంచాయతీ ప్రహరీ గోడ, సీసీ రోడ్ల ప్రారంభం

ఓదెల,ప్రభాతవార్త: ఓదెల మండల కేంద్రంలో రూ.26 లక్షల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ప్రారంభించారు. ఇందులో భాగంగా బతుకమ్మ ఘాట్, గ్రామ పంచాయతీ ప్రహరీ గోడ, సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ విజయరమణ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల్లా ముందుకు సాగుతున్నాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ఓదెల మండల కేంద్రంలో రూ.26 లక్షలతో పలు అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు వెల్లడించారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంతో పాటు అర్హులైన ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్నామని తెలిపారు. గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కూడా అవసరమని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తాచెదారాన్ని రోడ్లపై వేయకుండా పారిశుధ్యాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఓదెల మండల కేంద్రంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ సాగర రెడ్డి, సర్పంచ్ కనికిరెడ్డి సతీష్, ఉపసర్పంచ్ గోపతి శ్రీలత ప్రవీణ్, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు పిట్టల రవికుమార్, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, మాజీ ఎంపిటిసిలు బోడకుంట చిన్నస్వామి, బోడకుంట శంకర్, పాలకవర్గ సభ్యులు వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.





రోగుల రవాణాకు ఇబ్బందులు తొలగింపు..

ప్రభుత్వాసుపత్రిలో కొత్త ఫ్లోరింగ్
పెద్దపల్లి ప్రభుత్వాసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ చొరవ
సీసీ రోడ్డు తరహాలో పటిష్టమైన ఫ్లోరింగ్ పనులు పూర్తి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: పెద్దపల్లి ప్రభుత్వాసుపత్రిలో రోగులను వీల్‌చైర్లు, స్ట్రెచర్లపై ఎక్స్‌రే విభాగానికి తీసుకెళ్లే సమయంలో ఎదురవుతున్న ఇబ్బందులను తొలగించేందుకు సీసీ రోడ్డు తరహాలో పటిష్టమైన ఫ్లోరింగ్ పనులు పూర్తి చేయించినట్లు మెడికల్ సూపరిం టెండెంట్ తెలిపారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆసుపత్రి ప్రాంగణంలోని సీఓటీ విభాగం నుంచి టీహబ్‌కు వెళ్లే మార్గంలో రోగుల రవాణాకు ఇబ్బందులు ఎదురవుతున్న విషయాన్ని గుర్తించి తక్షణ చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. గతంలో మార్గంలో ఫ్లోరింగ్ సరిగా లేకపో వడంతో వీల్‌చైర్లు, స్ట్రెచర్ల కదలికలకు ఆటంకం కలిగి, అత్యవసర సమయాల్లో రోగులను తరలించడం కష్టంగా మారేదని వివరించారు. రోగులు, వారి సహాయకులు, ఆసుపత్రి సిబ్బంది పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని యుద్ధప్రాతిపదికన సీసీ రోడ్డు తరహాలో పటిష్టమైన ఫ్లోరింగ్ పనులు చేయించినట్లు తెలిపారు. కొత్తగా ఏర్పాటు చేసిన సుగమమైన మార్గంతో రోగులను ఎలాంటి జాప్యం లేకుండా సురక్షితంగా, వేగంగా ఎక్స్‌రే విభాగానికి తరలించేందుకు వీలవుతుందని పేర్కొన్నారు. ఆసుపత్రికి వచ్చే పేషెంట్ల సౌకర్యమే తమ మొదటి ప్రాధాన్యమని, భవిష్యత్తులోనూ ఇలాంటి సమస్యలు తలెత్తితే తక్షణ చర్యలు తీసుకుంటామని మెడికల్ సూపరింటెండెంట్ స్పష్టం చేశారు.

కన్నుల పండువగా ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు

జూలపల్లి,ప్రభాతవార్త: తెలంగాణ సంస్క ృతి,సంప్రదాయాలకు ప్రతీకగా, ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతి ఆరాధనకు ప్రతిరూపంగా నిలిచే బతుకమ్మ పండుగ సంబరాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.బొడ్డెమ్మతో మొదలైన బతుకమ్మ వేడుకల్లో భాగంగా శనివారం రోజున జూలపల్లి మండల వ్యాప్తంగా మహిళలు ఎంగిలిపూల బతుకమ్మను కన్నుల పండువగా జరుపుకున్నారు.తంగేడు,గునుగు, బంతి,చామంతి, తదితర రకరకాల రంగురంగుల పూలతో ఎంగిలిపూల బతుకమ్మలను అందంగా పేర్చి,వివిధ గ్రామాల్లో పాలకవర్గం ఏర్పాటు చేసిన బతుకమ్మ ఆట స్థలాలకు మహిళలు తీసుకువచ్చారు. తేలుకుంట గ్రామ సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ సంపత్ కుమార్ మాట్లాడుతూ పూలతో బతుకమ్మలను పేర్చి ప్రకృతిని ఆరాధించడం తెలంగాణ సంస్క ృతిలో ప్రత్యేకతను చాటుతుందన్నారు. బతుకమ్మ పండుగ మహిళలు ఐక్యతను పెంపొందించడంతో పాటు ప్రకృతి పట్ల ప్రేమ, పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను తెలియజేస్తుందని పేర్కొన్నారు. గ్రామ పాలకవర్గం ఏర్పాటుచేసిన చెరువు వద్ద బతుకమ్మఘాట్,వీధి దీపాలు,అలంకరణ లైట్ల వెలుగుల్లో బతుకమ్మ ప్రాంగణాలు శోభాయమానంగా మారాయి.మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మల చుట్టూ చేరి,ఆటపాటలు,కోలాటాలతో సందడి చేశారు.తెలంగాణ సంస్క ృతి,సంప్రదాయాలను ప్రతిబింబించే పాటలు పాడుతూ మహిళలు ఉత్సాహంగా బతుకమ్మ ఆడారు.అనంతరం ఎంగిలిపూల బతుకమ్మకు వీడ్కోలు పలుకుతూ నిమజ్జనం చేశారు. గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొనడంతో మహిళలు,స్థానికులు ఆనందోత్సాహాల మధ్య వేడుకల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దావు సంపత్ రెడ్డి, వార్డు సభ్యులు సంగెం లత వేణుగోపాల్, గొడిసెల కిట్టు,తమ్మనవేణి సదయ్య, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ఎస్సారెస్పీ నీటి విడుదల కోసం ఎమ్మెల్యే కృషి అభినందనీయం

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:



పొట్ట దశలో ఉన్న వరి పంట సాగుకు రైతులు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ ఎస్ఆర్ఎస్పి నీటి విడుదలకు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి విన్నవించగా కోరుట్ల నియోజకవర్గంతో పాటు జగిత్యాల జిల్లాకు 2000వేల క్యూసెక్కుల నీటి విడుదలకు ఆదేశాలు జారీ చేశారు.దీంతో నియోజవర్గ నీటి విడుదలకు ఎమ్మెల్యే డా.సంజయ్ చేసిన కృషి పట్ల రైతుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఒజ్జెల శ్రీనివాస్ తెలిపారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

మెట్‌పల్లి పట్టణంలోని సాయి శ్రీనివాస హాస్పిటల్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో పలువురు ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు.హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మేనేజ్‌మెంట్‌కు చెందిన అవుట్ల లక్ష్మణ్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త

జగ్గాసాగర్ పెద్ద చెరువు తూముల మరమ్మతులకు రూ.8.90 లక్షలు మంజూరు

రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:



కోరుట్ల నియోజకవర్గంలోని మెట్‌పల్లి మండలం జగ్గాసాగర్ గ్రామంలోని పెద్ద చెరువు తూములు, కాలువల మరమ్మతుల కోసం నీటిపారుదల శాఖ ద్వారా రూ.8.90 లక్షలు మంజూరైనట్లు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు శనివారం స్థానిక విలేకరులతో తెలిపారు. నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, భారీ, మధ్యతరహా నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ నలమడ ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

ఆటపాటలు, కోలాటాలతో సందడి చేసిన మహిళలు

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త



:మెట్‌పల్లి పట్టణంలోని గోల్ హనుమాన్ ఆలయం వద్ద తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు పట్టూరి తిరుపతి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను శనివారం ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ పండుగను పురస్కరించుకుని నిర్వహించిన ఈ వేడుకల్లో పరిసర ప్రాంతాలకు చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.మహిళలు బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ ఆటపాటలు, కోలాటాలతో ఉత్సాహంగా వేడుకలు జరుపుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు ఆనందోత్సాహాల మధ్య నిర్వహించుకున్నారని పట్టూరి తిరుపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో గోల్ హనుమాన్ ఆలయ పరిసర ప్రాంతాల మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

పెన్షన్ దరఖాస్తులపై ఇంటింటా క్షేత్రస్థాయి తనిఖీలు



మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

మెట్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో నూతన పెన్షన్ దరఖాస్తుల పరిశీలనలో భాగంగా డీఆర్‌డీఓ ఏ. రఘువరన్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో అధికారులు ఇంటింటా క్షేత్రస్థాయి తనిఖీలు శనివారం నిర్వహించారు.పెన్షన్‌కు దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు, అర్హతలను పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన లబ్ధిదారులను గుర్తించి, పారదర్శకంగా పెన్షన్లు మంజూరు చేసేందుకు ఈ ప్రక్రియ చేపట్టారు. కార్యక్రమంలో వార్డు ఆఫీసర్లు, ఫీల్డ్ వెరిఫికేషన్ అధికారులు, నాయకులు సుధాకర్ గౌడ్, రవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన బతుకమ్మ సంబరాలు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త



ఇబ్రహీంపట్నం మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ నేడు ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైంది. మహిళలు యువతులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ ఉత్సవాల్లో పాల్గొన్నారు. తంగేడు, గునుగు, బంతి, చామంతి తదితర కాలానుగుణ పూలతో బతుకమ్మలను అందంగా అలంకరిస్తున్నారు. మహిళలు కుటుంబ సభ్యులు, స్నేహితులు, పొరుగువారితో కలిసి బతుకమ్మ ఆడుతూ పండుగ సందడిని పంచుకుంటున్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మగౌరవానికి, మహిళల ఐక్యతకు, ప్రకృతితో మనిషికి ఉన్న అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుంది. తొమ్మిది రోజులపాటు జరగనున్నాయి

విద్యుత్ సబ్‌స్టేషన్‌లో పిచ్చి మొక్కలు తొలగించాలి

మల్లాపూర్ ప్రభాతవార్త



:మల్లాపూర్ మండలంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో పిచ్చి మొక్కలు పెరిగి పరిసరాలు అపరిశుభ్రంగా మారాయని బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్ర రాజు అన్నారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సబ్‌స్టేషన్ పక్కనే ఉన్న ఆలయానికి వచ్చే భక్తులు పాములు, తేళ్ల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి సబ్‌స్టేషన్ పరిసరాలను శుభ్రం చేయించాలని రాజు డిమాండ్ చేశారు. అధికారులు నిరక్ష్యం చేస్తే బీజేపీ కార్యకర్తలే స్వచ్ఛందంగా ముందుకొచ్చి శుభ్రత కార్యక్రమం చేపడతారని తెలిపారు.ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన స్వచ్ఛ భారత్ కార్యక్రమానికి అనుగుణంగా పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. అధికారులు తక్షణమే చర్యలు తీసుకోకపోతే పరిణామాలు వేరుగా ఉంటాయని ఎర్ర రాజు హెచ్చరించారు.

ఓబులాపూర్‌లో కిరాణా దుకాణాల్లో మద్యం విక్రయాలు

!అక్రమ మద్యం అమ్మకాలపై చర్యలు తీసుకోవాలి..



మల్లాపూర్, ప్రభాతవార్త:

మండలంలోని ఓబులాపూర్ గ్రామ ప్రధాన కూడలిలోని కొన్ని కిరాణా దుకాణాల్లో మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామంలో మద్యం విక్రయాలకు లెండర్లు లేకపోవడాన్ని ఆసరాగా చేసుకుని కొందరు దుకాణ నిర్వాహకులు జనావాసాల మధ్యే మద్యం విక్రయిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.ప్రధాన కూడలిలో సాగుతున్న ఈ విక్రయాలతో ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, మహిళలు అసౌకర్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై ఫిర్యాదులు చేస్తున్నప్పటికీ పోలీసులు, ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, కిరాణా దుకాణాల్లో జరుగుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అక్రమ మద్యం విక్రయాలపై విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, మహిళలు కోరుతున్నారు.

ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:



మెట్‌పల్లి పట్టణంలో ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగలో మహిళలు ఉత్సాహంగా పాల్గొని, రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో సంబరాలు జరుపుకున్నారు. సంప్రదాయ బతుకమ్మ పాటలతో వేడుకల ప్రాంగణం సందడిగా మారింది.ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం ప్రతినిధులు, మహిళలు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి



ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

చందుర్తి : ప్రభాతవార్త

దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలని ప్రభుత్వ విప్. వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో దుర్గామాత ప్రతిష్టాపన కార్యక్రమంలో శనివారం రాత్రి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను యువజన సంఘ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పులి సత్యం. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొట్టే ప్రభాకర్ దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు,

సిరిసిల్ల వార్త

శక్తి స్వరూపిణి దుర్గమ్మ ఆగమనం..

అమ్మ ఆగమనంతో మార్మోగిన తంగళ్లపల్లి.

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త

..తంగళ్లపల్లి మండల కేంద్రంలో దుర్గామాత ఆగమనం అంగరంగ వైభవంగా జరిగింది. స్థానిక గౌరీశ్వరీ దేవి మండపం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.దుర్గామాత ఆగమన ఉత్సవంలో పోతురాజులు,కాళికా అవతారాలతో కళాకారులు చేసిన అగ్ని విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.నోటి నుండి నిప్పులు కక్కుతూ, అగ్ని వలయం మధ్య చేసిన విన్యాసాలు చూపరులను మంత్రముగ్ధులను చేశాయి.అమ్మవారి రూపాలను చూసేందుకు తంగళ్లపల్లి గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.డప్పు వాయిద్యాలు,భక్తి గీతాల మధ్య గ్రామం మొత్తం భక్తిమయంగా మారింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తంగళ్లపల్లి ఎస్ఐ సిరిసిల్ల అశోక్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం



మండప నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో గౌరీశ్వరీ దేవి మండప సభ్యులు నందగిరి భాస్కర్,చక్క రాజశేఖర్,కొడం సాయి కుమార్,లింగారి అజయ్,పోతుగంటి నాగరాజు, ఎగుర్ల ప్రశాంత్,గట్టిపల్లి రాంప్రసాద్,లింగం కిరణ్, విష్ణు, ఒడ్నాల సాగర్, దయ్యాల విజయ్,అభినయ్ తదితరులు పాల్గొన్నారు..



శాయిపల్లిలో నషా ముక్త్ భారత్ ర్యాలీ

మాదకద్రవ్యాల పై అవగాహన.

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

.తంగళ్లపల్లి మండలం దేశాయిపల్లి గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు నషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు.మాదకద్రవ్యాలు,మద్యపానం దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. మై భారత్ పోర్టల్ నమోదు పై జిల్లా యూత్ ఆఫీసర్ తిరుపతి రెడ్డి వివరించారు.ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మానసిక నిపుణులు డా. పున్నం చందర్,హెల్పింగ్ ఆర్ట్స్ అధ్యక్షులు ఈశ్వర్ వ్యసన విముక్తి,చికిత్స పై సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు డా. పి. మాధవి,డా. ఎ. వెంకట్రామ్,సర్పంచ్ రజిత రమేష్, అధ్యాపకులు డా. రామకాంత్,డా. శ్రీజ,డా. శశాంక్, గ్రామస్తులు,యువత తదితరులు పాల్గొన్నారు

ప్రైవేట్ టీచర్లకూ దసరా సెలవులు ఇవ్వాలి:

సీపీఎం డిమాండ్

సిరిసిల్ల అర్బన్, ప్రభాత వార్త:

ప్రభుత్వం ప్రకటించిన దసరా సెలవులను ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బందికీ వర్తింపజేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మూశం రమేష్ శనివారం విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు. సెలవుల్లో ఆన్‌లైన్ బోధన, పదో తరగతి ప్రత్యేక తరగతుల పేరుతో బడులు నిర్వహించకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఎగమంటి ఎల్లారెడ్డి, కోడం రమణ, ఎలిగేటి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

శాసనమండలి సభ్యత్వం కోసం మంత్రులను కలిసిన గుడ్ల జ్యోతి కిరణ్

సిరిసిల్ల పద్మశాలి బిడ్డకు ఎమ్మెల్సీ అవకాశం కల్పించాలి... మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిల్ల శ్రీధర్ బాబులను కోరిన జ్యోతి కిరణ్

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న, సిరిసిల్ల పట్టణానికి చెందిన పద్మశాలి నాయకురాలు గుడ్ల జ్యోతి కిరణ్ శనివారం హైదరాబాద్‌లోని మంత్రుల నివాసంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రులు పొన్నం ప్రభాకర్ మరియు శాసనసభ వ్యవహారాల, ఐటీ శాఖ మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబులను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా, ఇటీవల సిరిసిల్ల పట్టణంలో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పద్మశాలి ముద్దుబిడ్డకు శాసనమండలి (ఎమ్మెల్సీ) సభ్యత్వం ఇస్తామని ప్రకటించిన విషయాన్ని ఆమె మంత్రుల దృష్టికి తీసుకువచ్చారు. తెలంగాణ ఉద్యమ కాలంలో తాను చేపట్టిన ధర్నాలు, ఆమరణ నిరాహార దీక్షలు మరియు దేశ రాజధాని న్యూఢిల్లీలో నిర్వహించిన నిరసన కార్యక్రమాల్లో తన పాత్రను వివరించి, తనకు శాసనమండలి సభ్యత్వం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.అలాగే, తన కుటుంబ రాజకీయ మరియు



స్వాతంత్ర్య సమరయోధుల నేపథ్యాన్ని ఆమె మంత్రులకు గుర్తుచేశారు. తన తండ్రి కీర్తిశేషులు గుడ్ల లక్ష్మీనరసయ్య స్వాతంత్ర్య సమరయోధులుగా, అంతేకాకుండా మాజీ ప్రధాని పీవీ నరసింహారావు మరియు సీనియర్ నాయకులు జువ్వాడి చొక్కారావు సన్నిహితులుగా సేవలు అందించారని తెలిపారు. తన తల్లి, వదిన లు సిరిసిల్ల పట్టణంలో గ్రామ పంచాయతీ మరియు మున్సిపల్ కౌన్సిలర్లుగా కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రాతినిధ్యం వహించి పార్టీ బలోపేతానికి కృషి చేశారని వివరించారు.ఈ కార్యక్రమంలో జ్యోతి కిరణ్ వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వైద్య శివప్రసాద్, చేపూరి శ్రీనివాస్, డాక్టర్ గుడ్ల సుస్మిత్, సిరిసిల్ల టౌన్ క్లబ్ మాజీ అధ్యక్షులు గుడ్ల రవి తదితరులు పాల్గొన్నారు. గుడ్ల జ్యోతి కిరణ్ విజ్ఞప్తిని ఆలకించిన మంత్రులు ఇద్దరూ సానుకూలంగా స్పందిస్తూ, ఈ విషయాన్ని తప్పకుండా పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

గల్ఫ్‌ఏజెంట్ల మోసాలకు గ్రామీణులు బలి

అప్పులు చేసి విదేశాలకు ప్రయాణము,ఉపాధి దొరక్క స్వదేశానికి తిరుగుముఖం

చేతిలో చిల్లిగవ్వ లేక తీరని అప్పులతో బాధితుల కుటుంబాల ఆవేద

ముస్తాబాద్ ప్రభాత వార్త:

గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి లేకపోవడంతో కుటుంబ పోషణకోసం గల్ఫ్ దేశాలకు వెళ్లాలని ఆశపడుతున్న నిరుద్యోగ యువకులను కొందరు ఏజెంట్లు లక్ష్యంగా చేసుకునీ మంచి దేశం జీతం బాగుంటుందని నకిలీ వీసాలు ఇచ్చి డబ్బులు లక్షల్లో కట్టించుకొని అక్కడికి వెళ్ళాక అస్సలు కథ అర్థము అవుతుందనీ బాధితులు వాపోతున్నారు.ఇక్కడ చెప్పింది వేరు అక్కడ చేసే పనివేరు ఇలా గ్రామీణ అమాయకుల మీద నకిల ఏజెంట్ల మోసాలు ఈ వారం ప్రత్యేక కథనం నకిలి వీసాల పేరుతో.అధిక జీతం,మంచి ఉద్యోగం, ఉచిత వసతి అంటూ నమ్మబలికి లక్షల్లో రూపాయలు వసూలు చేసి వీసాల పేరుతో ఘరానా మోసం చేస్తున్నారని బాధితులు వాపోతున్నారు.తీరా విదేశం వెళ్లిన తర్వాత చెప్పిన ఉద్యోగం లభించక, సరైన వేతనం అందక, కనీస అవసరాలు తీర్చుకోలేని పరిస్థితులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేఇస్తున్నారు.చివరకు చేసేదేమీ లేక స్వదేశానికి తిరుగు ప్రయాణం చేస్తున్నారు.ఉపాధి ఆశ చూపి డబ్బులు వసూలు చేసి పల్లెల్లో వ్యవసాయ



పనులు,కూలి పనులపైనే ఆధారపడే కుటుంబాలకు ఆర్థిక ఇబ్బందులు నిత్యకృత్యంగా మారుతున్నాయి. కుటుంబాన్ని ఆర్థికంగా నిలబెట్టాలనే లక్ష్యంతో యువకులు గల్ఫ్ దేశాలకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు.ఇదే అదునుగా భావిస్తున్న కొందరు ఏజెంట్లు విదేశాల్లో మంచి ఉద్యోగాలు ఇప్పిస్తామని హామీలు ఇస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.నెలకు భారీ వేతనం వస్తుందని, ఓవర్‌టైమ్ సౌకర్యం ఉంటుందని,వసతి, భోజనం కూడా కల్పిస్తారని నమ్మిస్తున్నారు.వారి మాటలు నమ్మిన యువకులు అప్పులు చేసి మరీ డబ్బులు చెల్లిస్తున్నారు,విదేశాలకు వెళ్లాక అసలు కథ ఏజెంట్ల హామీలను నమ్మి గల్ఫ్ దేశాలకు చేరుకున్న తర్వాత కొందరికి అసలు పరిస్థితి అర్థమవుతోంది. చెప్పిన ఉద్యోగం కాకుండా వేరే పనులు చూపించడం, హామీ ఇచ్చినంత జీతం అందకపోవడం,వని కల్పించకపోవడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయని బాధితులు చెబుతున్నారు.



నూతన యాదవ సంఘం కార్యవర్గానికి ఘన సన్మానం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

ఇల్లంతకుంట మండలములోని సోమారం పేట,అనంతగిరి గ్రామాల యాదవ సంఘాల ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన శ్రీకృష్ణ గోపాల మండల యాదవ సంఘం కార్యవర్గాన్ని శనివారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఓరుపుల రాములు మాట్లాడుతూ గ్రామాల్లో యాదవులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.మండలంలోని అన్ని గ్రామాల యాదవ బంధువులు ఐకమత్యంతో ఉంటూ సంఘాలను బలోపేతం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు బాలరాజు,కార్యదర్శి అజయ్,కోశాధికారి రాజశేఖర్,జ్యోర రాజయ్య,సోమారం పేట యాదవ సంఘం అధ్యక్షుడు పలమారు కుంటయ్య,ఉపాధ్యక్షుడు సంకటి మల్లయ్య,కార్యదర్శులు వంగ తిరువతి,పూజారి ఓజయ్య,అనంతగిరి యాదవ సంఘం అధ్యక్షుడు



,సర్పంచ్ అరుకల నవీన్ యాదవ్ ,ఉపాధ్యక్షుడు మీసం శ్రీనివాస్ యాదవ్ ,మల్లయ్య ,కొమురయ్య, మల్లయ్య ,శ్రీనివాస్,మల్లేశం,ఎల్లయ్య,మల్లయ్య,అంజయ్య,కుమారస్వామి,కృష్ణ,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



పేద మహిళలకు చీరల పంపిణీ చేసిన లక్ష్మణ్

ముస్తాబాద్ ప్రభాత వార్త

:చికోడ్ గ్రామానికి చెందిన కొప్పులక్ష్మ ణ్ తన తల్లి తండ్రుల జ్ఞాపకార్థం పితృ అమావాస్య రోజున గ్రామానికి చెందిన 15 మంది నిరుపేద మహిళలకు గ్రామసర్పంచ్ బొమ్మేనా ఆంజనేయులు ఆధ్వర్యములో శనివారం చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమములో గ్రామ ఉప సర్పంచ్ అస రంజిత్ గ్రామస్తులు పాల్గొన్నారు.

ముందస్తు బతుకమ్మ సంబరాలు.. పూజలతో అలరించిన చిన్నారులు

!ప్రకృతి ఆరాధనే బతుకమ్మ సంస్కృతి.. సూర్య పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ కిరణ్ కరస్పాండెంట్ జీవిత .బీర్ పూర్ ప్రభాత వార్త

.జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలోని సూర్య పబ్లిక్ స్కూల్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ పండుగ సంబరాలను అత్యంత అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఉత్సాహంగా పాఠశాలకు విచ్చేసి సందడి చేశారు.ఈ వేడుకల్లో భాగంగా పిల్లలు మరియు వారి తల్లిదండ్రులు కలిసి రంగురంగుల అందమైన పువ్వులతో, తీరొక్క పూలతో బతుకమ్మలను అత్యంత మనోహరంగా అలంకరించారు. ప్రకృతిలో లభించే వివిధ రకాల పూలను పేర్చి, గౌరమ్మను తయారు చేసి భక్తిశ్రద్ధలతో పూజించారు. ఈ అలంకరణలో చిన్నారుల సృజనాత్మకత ప్రత్యేకంగా ప్రతిబింబించింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్, కరస్పాండెంట్ జీవిత విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు బతుకమ్మ పండుగ విశిష్టతను వివరంగా తెలియజేశారు. పూలను దేవుడిగా భావించి పూజించే ఏకైక పండుగ బతుకమ్మ అని, ఇది మన దేశంలో కేవలం తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే జరుపుకునే ప్రత్యేక పండుగ అని వారు పేర్కొన్నారు. పువ్వులను పూజించడం, దైవాన్ని పువ్వుల రూపంలో చూడటం మన ఆచార సంప్రదాయాల్లో భాగమని వివరించారు. ఖిబతుకమ్మఖి అంటేనే ఆడబిడ్డ అని, ఆడబిడ్డ ఉన్న ప్రతి ఇంట్లో ఈ పండుగ ఒక అంబరంలా ఆనందాన్ని తెస్తుందని తెలిపారు. ప్రకృతిని పూజించడం ద్వారా భగవంతుని కృపాకటాక్షాలు పొందగలమని చెప్పడానికి పూలతో



బతుకమ్మను పేర్చి పూజించడం మన పూర్వీకుల నుంచి వస్తున్న ఆచారమని వారు తెలిపారు.ఉదయం నుంచి సాయంత్రం వరకు పిల్లలు, తల్లిదండ్రులు ఉత్సాహంగా ఆడిపాడారు. వేడుకల్లో భాగంగా అద్భుతంగా బతుకమ్మను అలంకరించి పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేసి అభినందించారు. సాయంత్రం వేళలో గ్రామ సమీపంలోని నీటి కుంటలో బతుకమ్మలను సంప్రదాయబద్ధంగా నిమజ్జనం చేశారు. అనంతరం అందరూ మిఠాయిలు పంపిణీ చేసుకొని ఒకరికొకరు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్, కరస్పాండెంట్ జీవిత, అకడమిక్ ఇంచార్జీ పుష్పలత, బీర్పూర్ సర్పంచ్ హరీష్, ఇందిరా నగర్ సర్పంచ్ శ్రీలత ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అలాగే బహుమతి సెలెక్షన్ నిర్వహించిన ఉపాధ్యాయులు సంతోష్, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ వేడుకలను విజయవంతం చేశారు.

లక్ష పోస్ట్ కార్డు ఉద్యమం" అభినందనీయం.

.మంత్రి అడ్లూరి. లక్ష్మణ్ కుమార్ జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త

:కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి బోగోజీ. ముకేష్ ఖన్నా ఆధ్వర్యంలో కమీషనర్ జ్ఞానేష్ కుమార్ ని పదవి నుండి తొలగించాలని నిర్వహించిన కార్యక్రమం లో మంత్రి మాట్లాడుతూ భారత రాష్ట్రపతి కి లక్ష పోస్టు కార్డులను పంపించే విధంగా వినూత్న రీతిలో కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని కేంద్ర ప్రభుత్వ ఆలోచన విధానాన్ని అమలు చేస్తున్న జ్ఞానేష్ కుమార్ ని తక్షణమే ఆ పదవి నుండి తొలగించాలని రాజ్యాంగ పౌరులకు కల్పించిన హక్కులను కేంద్ర ప్రభుత్వం హరిస్తుందని బిజెపి నాయకులు ఇప్పటికైనా కళ్ళు తెరవాలని లేనిపక్షంలో రాబోవు రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గాజంగి నందయ్య,మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి. శ్రీనివాస్,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడవాల.జ్యోతి లక్ష్మణ్, పిసిసి సభ్యులు గిరి



నాగభూషణం,ఏఎంసీ చైర్మన్ నారాయణరెడ్డి,పీఏసీఎస్ చైర్మన్ దామోదర్ రావు, రాయికల్ ఏఎంసీ చైర్మన్ రవీందర్రావు,మైనారిటీ కాంగ్రెస్ నాయకులు మన్సూర్ అలీ ముజీబ్ భాయి,కాంగ్రెస్ సేవాదళ్ పట్టణ అధ్యక్షులు రాజేందర్ జిల్లా కార్యదర్శి భూషణం, మండల కార్యదర్శి రవి, ఉష కోళ్ల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

కనకదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో దశమ వర్ష దుర్గశరన్నవరాత్రోత్సవాలకు ఏర్పాట్ల కు ముస్తాబయిన మండపం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కేంద్రంలోని అష్టలక్ష్మి దేవాలయ ఆవరణలో కనక దుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో దశమ వర్ష దుర్గ శరన్నవరాత్రి ఉత్సవాలలో భక్తుల కొంగు బంగారంగా విరాజిల్లుతోంది. రేపు ఆదివారం ఉదయం 8 గంటలకు అంగరంగ వైభవంగా ఊరేగింపుగా బైపాస్ దేవిశ్రీ గార్డెన్ నుండి ప్రారంభమై పుర వీధులు గుండా జంబిగద్దే ,అంబేద్కర్ సర్కిల్, టవర్ సర్కిల్, రాంబజార్, కృష్ణా నగర్ , అష్టలక్ష్మి ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన అమ్మవారు మండపానికి చేరుతుంది. గత 9 సంవత్సరాల నుండి ఆలయంలో అమ్మవారిని సంపూర్ణాంగా మట్టితో తయారు చేసిన అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేసి అమ్మవారి మహా కలశ స్థాపన, దీక్షలు



అంకురార్పణతో మొదలై ప్రతిరోజు ఒకరూపంతో,అలంకరణ తో అమ్మవారు దర్శనం ఇవ్వనున్నట్లు కనకదుర్గ సేవా సమితి నిర్వాహకులు తెలిపారు.

సిరిసిల్ల విద్యానగర్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

ఆటపాటలతో అలరించిన మహిళలు, చిన్నారులు

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త

సిరిసిల్ల పట్టణంలోని విద్యానగర్‌లో శ్రీ అభయాంజనేయ సొసైటీ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. కాలనీ మహిళలు, చిన్నారులు, స్థానికులు పెద్ద ఎత్తున హాజరై ఐక్యమత్యంతో, ఉత్సాహంగా ఈ బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మల చుట్టూ మహిళలు, పిల్లలు చప్పట్లు కొడుతూ తెలంగాణ జానపద గేయాలతో ఆడిపాడారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, పశుసంపద, పంటలు సమృద్ధిగా పండాలని మరియు ఎలాంటి ప్రకృతి విపత్తులు రాకుండా ప్రజలను చల్లగా చూడాలని బతుకమ్మ తల్లిని పూజించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ అభయాంజనేయ సొసైటీ అధ్యక్షులు బొల్లి రామ్మోహన్, ప్రధాన కార్యదర్శి ఎల్లారెడ్డి, ప్రతినిధులు కోడం సతీష్, తిరుపతి రెడ్డి, దేవేందర్ గౌడ్, చేరాల



ప్రసాద్, కరుణాకర్ రెడ్డి, రత్నాకర్, లచ్చయ్యలతో పాటు కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జగిత్యాల వార్త



ఆపి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్లు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణ పావని కంటి ఆసుపత్రిలో ఆపి రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గానికి చెందిన 12 మంది నిరుపేదలకు ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. అనంతరం వారికి ఉచిత కంటి అద్దాలు మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డా విజయ్,నాయకులు తదితరులు ఉన్నారు.

సర్ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేసిన చేసిన అంగన్‌వాడీ టీచర్లకు ఘన సన్మానం.



.బీర్ పూర్ ప్రభాత వార్త

.జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం తుంగుర్ గ్రామంలో సర్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసిన స్థానిక బి.ఎల్.ఓ లుగా వ్యవహరించిన అంగన్‌వాడీ టీచర్లను లక్ష్మి, రమ విజయలక్ష్మి లను,బిజెపి నాయకులు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బిఎల్ఓ లను ఘనంగా సన్మానించి కృతజ్ఞత తెలుపడం జరిగిందని గ్రామంలో విజయవంతంగా సర్వే నిర్వహించి సర్వేను విజయవంతంగా పూర్తి చేయడం వెనుక బిఎల్ఓల నిరంతర శ్రమ ఎంతగానో ఉందన్నారు.క్షేత్రస్థాయిలో గ్రామాల్లో ఉండే పలు రకాల ఇబ్బందులను, స్థానిక సమస్యలను ఎదుర్కొంటూ, నిరంతరం శ్రమిస్తూ సర్వే ప్రక్రియను ముందుకు తీసుకెళ్లడంలో అంగన్‌వాడీ టీచర్ల పాత్ర అమోఘమైనదని కొనియాడారు. వారి సేవలకు గుర్తింపుగా శాలువాలతో సత్కరించి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీర్పూర్ మండల బిజెపి అధ్యక్షుడు ఆడెపు నరసయ్య, ప్రధాన కార్యదర్శి రవి, సీనియర్ బిజెపి నాయకులు ఆడెపు రమేష్, లింగన్న, భూమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

చెల్గల్‌లో 50 ఏళ్ల వ్యక్తి అదృశ్యం ఆచూకీ తెలిపితే పోలీసులకు సమాచారం ఇవ్వండి

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త

:జగిత్యాల మండల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చెల్గల్ గ్రామానికి చెందిన ఓర్సు సాయిలు గత నెల 30వ తేదీ నుంచి అదృశ్యమయ్యారు .కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం సెప్టెంబర్ 30న మధ్యాహ్నం 12 గంటలకు ఆయన ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు.చుట్టుపక్కల ప్రాంతాలు, బంధువుల ఇళ్లలో వెతికినప్పటికీ ఆచూకీ లభించలేదు.అదృశ్యమయ్యే సమయంలో ఆయన సిమెంట్ రంగు షర్టు,నీలం రంగు లుంగీ ధరించి ఉన్నారు.ఈ వ్యక్తి ఆచూకీ ఎక్కడైనా లభిస్తే వెంటనే జగిత్యాల రూరల్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ని 8712656822 నంబరులో సంప్రదించి తగిన సమాచారం అందించాలని పోలీసులు కోరారు.



బయటకు పరస్పర విమర్శలు.. తెరవెనుక సహకరించుకొవడం

ఇరవై ఏళ్లుగా ప్రజలను మభ్యపెడుతూ రాజకీయ డ్రామాలు గత పాలకవర్గం అవినీతిని నేడు బిఆర్ఎస్ నేతలే అంగీకరిస్తున్నారురెండు పార్టీలది అంతా నాటకం బూటకం. మునిగిపోతున్న రెండు నావలపై ఎక్కేదెవరు, చేరికలంతా బూటకం.మొన్న బీజేపీ నీటి విడుదల పై డ్రామా,నిన్న బిఆర్ఎస్ మున్సిపల్ ముట్టడి డ్రామా సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

కరీంనగర్, ప్రభాతవార్త :



కరీంనగర్‌లో బీజేపీ,బీఆర్ఎస్ రెండు పార్టీలు పరస్పర రాజకీయ ప్రయోజనాల కోసం మ్యాచ్ ఫిక్సింగ్ రాజకీయాలకు పాల్పడుతున్నాయని సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి విమర్శించారు.స్థానిక నరేందర్ రెడ్డి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏఎన్నికలైనా బీజేపీ,బిఆర్ఎస్ రెండు పార్టీల నాయకులు ఒకరికొకరు తెర వెనుక సహకరించుకొని తెర ముందు ఒకరిపై మరొకరు విమర్శలు చేసుకోవడం దాదాపు రెండు దశాబ్దాలుగా జరుగుతున్నదని ఇకపై ఇలాంటి డ్రామాలను ప్రజలు సహించరని ప్రజలు అన్నీ గమనిస్తున్నారని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.మొన్నటి మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రత్యక్షంగా బీజేపీకి సహకరించిందని, తద్వారా బీజేపీ పాలకవర్గం ఏర్పాటుకు తోడ్పడిందని ఆరోపించారు.ఇప్పుడు మళ్లీ రెండు పార్టీలు పరస్పరం విమర్శలు చేసుకుంటూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాయని అన్నారు.గత పాలకవర్గం అవినీతిపై బీజేపీ లో చేరిన నాయకున్ని ఉద్దేశించి బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతున్నారని అనాడు నేను మొత్తుకున్నానని అప్పుడు నోరు తెరవని వారు ఇప్పుడు ఒప్పుకుంటున్నారని మొత్తంగా బిఆర్ఎస్ పాలనలో అవినీతి జరిగిందని వాళ్లే ఒప్పుకుంటున్నారని నరేందర్ రెడ్డి అన్నారు.అప్పట్లో బాధ్యతాయుత స్థానాల్లో ఉన్న నాయకులకు ఈ వ్యవహారాలు తెలియకుండా జరిగాయా అని ప్రశ్నించారు.స్మార్ట్ సిటీ ప్రాజెక్టుతోపాటు ఇతర అభివృద్ధి కార్యక్రమాలపై అప్పట్లో స్పందించని నాయకులు ఇప్పుడు మాట్లాడటం రాజకీయ అవకాశవాదానికి నిదర్శనమని విమర్శించారు.గణేశ్ నిమజ్జనానికి నీటి విడుదలపై బీజేపీ డ్రామా ఆడితే,బతుకమ్మ పండుగ ఏర్పాట్లపై బిఆర్ఎస్ మున్సిపల్ ముట్టడి డ్రామా ఆడుతోందని విమర్శించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు పర్యవేక్షి తున్నారని,ప్రజలను ఇబ్బందులకు గురిచేసే ప్రయత్నాలను రాష్ట్ర ప్రభుత్వం ఉపేక్షి ంచబోదని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.కరీంనగర్ లో ప్రజలు ప్రత్యామ్నాయం కోరుకుంటున్నారని బీజేపీ, బీఆర్ఎస్ రాజకీయాలపై ప్రజల్లో విసుగు పెరుగుతోందని నరేందర్‌రెడ్డి అన్నారు. రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలపై నిష్పక్షపాతంగా పోరాడే, నిజాయతీతో పనిచేసే నాయకత్వానికి ప్రజలు ప్రాధాన్యమిస్తారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షాన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రజాక్షేతంలోకి వెళ్లి రెండు పార్టీల రాజకీయాలను ప్రజలకు వివరిస్తామని చెప్పారు.ఇరవై ఏళ్లుగా సాగుతున్న రాజకీయ నాటకాలకు ఇక తెరపడాల్సిన సమయం వచ్చిందని, ప్రజలు అన్నింటినీ నిశితంగా గమనిస్తున్నారని ఆయన అన్నారు. కరీంనగర్ ప్రజలు సరైన సమయంలో తమ నిర్ణయాన్ని వెల్లడిస్తారని, ప్రజల సమస్యలను పక్కనపెట్టి రాజకీయ ప్రయోజనాల కోసం పనిచేసే పార్టీలకు తగిన గుణపాఠం చెబుతారని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో కార్పొరేటర్లు వరాల నర్సింగం,పర్వతం మల్లేశం,కాంతాల జగన్ రెడ్డి,నాయకులు గుండాటి శ్రీనివాస్ రెడ్డి,దన్నాసింగ్,జీడి రమేష్, మామిడి సత్యనారాయణ రెడ్డి,జిలకర రమేష్,గుడిపాటి రమణా రెడ్డి,మిర్యాల శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమతుల్యమైన వ్యాపారం సంతృప్తికరమైన జీవితం

నేడు బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో వ్యాపార వాణిజ్య వర్గాల సమావేశం

.కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:



ప్రస్తుత ఆధునిక సమాజంలో వివిధ వృత్తులలో పని చేస్తున్న వ్యక్తులు మానసిక సంఘర్షణల మధ్య జీవితాలు గడపాల్సిన పరిస్థితి ఏర్పడిందనిప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వ విద్యాలయం స్థానిక సేవాకేంద్రం నిర్వాహకులు బి.కె విజయలక్షి ్మ, బి కే మనీషా,ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చిట్టిమల్ల శ్రీనివాస్ అన్నారు. ప్రతి వ్యక్తి మానసిక ప్రశాంతతతో ఉన్నప్పుడే ఆయా రంగాలలో వారు రాణించేందుకు వీలు కలుగుతుందన్నారు.స్థానిక కిసాన్ నగర్ లోని మైత్రి కన్వెన్షన్ లో ఆదివారం ఛాంబర్ ఆఫ్ కామర్స్ సౌజన్యంతో ఖిసమతుల్యమైన వ్యాపారం సంతృప్తికరమైన జీవితం" అనే అంశంపై సదస్సు నిర్వహిస్తున్న సందర్భంగా శనివారం స్థానిక బ్రహ్మకుమారిస్ కేంద్రంలోసంబంధిత వివరాలను విలేకరులకు వెల్లడించారు.బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలోని రాజయోగ ఫౌండేషన్ ద్వారావివిధ వృత్తులలో ఉన్న వారికిమానసిక ఒత్తిళ్ళను తగ్గించుకొనే కార్యక్రమాలు అనేకం నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. అందులో భాగంగానే కరీంనగర్ పట్టణంలోని వ్యాపార, వాణిజ్య వర్గాల వారికోసం ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.ఆదివారం ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే సమావేశం మధ్యాహ్నం 2.30 గంటల వరకు జరుగుతుందన్నారు. "వ్యాపారం లో విజయం మరియు సంతృప్తికరమైన జీవితం " రెండు కలిసి ఎదగ గలవా? అనే అంశంపై బిజినెస్ వింగ్ నేషనల్ కోఆర్డినేటర్ బ్రహ్మకుమారి దీప వ్యాపార వాణిజ వర్గాలకు అవగాహన కల్పిస్తారని తెలిపారు. స్థానిక శాసనసభ్యులు గంగుల కమలాకర్, మేయర్ కోలగాని శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో పాల్గొని మార్గ దర్శనం చేయనున్నారని తెలిపారు.

పోలీస్ ఫ్లాగ్ డే-2026: వ్యాసరచన, లఘు చిత్రాలు, ఫోటోగ్రఫీ పోటీలు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :



అక్టోబర్ 21న జరగనున్న 'పోలీస్ ఫ్లాగ్ డే-2026' సందర్భాన్ని పురస్కరించుకుని కరీంనగర్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన, లఘు చిత్రాలు (షార్ట్ ఫిల్మ్స్), ఫోటోగ్రఫీ పోటీలు నిర్వహిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, తెలిపారు. ఈ పోటీల్లో విద్యార్థులు, యువత, పోలీసు సిబ్బంది విశేషంగా పాల్గొని తమ సృజనాత్మకతను చాటాలని పిలుపునిచ్చారు.విధి నిర్వహణలో పోలీసులు చేస్తున్న త్యాగాలు, సమాజ భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో వారి పాత్రపై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే లక్ష ్యంగా ఈ పోటీలను ఏర్పాటు చేశామని ఆయన పేరొన్నారు.పోటీల వివరాలు:వ్యాసరచన పోటీలు (12వ తరగతి వరకు): తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్ భాషల్లో సైబర్ నేరాల నివారణ, మాదకద్రవ్యాల నిరోధం, విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండేందుకు పాటించాల్సిన చర్యలపై పోలీస్ స్టేషన్ స్థాయిలో పోటీలు ఉంటాయి.వ్యాసరచన పోటీలు (డిగ్రీ, ఉన్నత విద్య): సోషల్ మీడియా దుర్వినియోగం అరికట్టడం, తెలంగాణను 'డ్రగ్ ఫ్రీ' రాష్ట్రంగా మార్చడంలో పౌరుల పాత్రపై పోటీలు నిర్వహించనున్నారు.లఘు చిత్రాల పోటీలు : పోలీసుల సేవలు, సైబర్ అవగాహన, డ్రగ్స్ దుష్ప్రభావాలపై గరిష్ఠంగా 3 నిమిషాల నిడివి ఉన్న లఘు చిత్రాలనురూపొందించవచ్చు.ఫోటోగ్రఫీ పోటీలు: పోలీసుల విధులు, ట్రాఫిక్ నిర్వహణ, ప్రజా సంబంధాలు ప్రతిబింబించేలా ఇటీవల తీసిన ఫోటోలను సమర్పించాలి.ఎంట్రీల సమర్పణ గడువు:

లఘు చిత్రాలు, ఫోటోగ్రఫీ పోటీల్లో పాల్గొనాలనుకునే వారు తమ ఎంట్రీలను సమీప పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ద్వారా ఈ నెల 20వ తేదీలోగా కరీంనగర్ సీపీ కార్యాలయానికి అందజేయాలని సూచించారు. యూనిట్ స్థాయిలో ఎంపికైన ఉత్తమ చిత్రాలు, ఫోటోలను రాష్ట్రస్థాయి పరిశీలనకు పంపించి, విజేతలకు ప్రతిభా ధ్రువపత్రాలు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు.యువత, ఫోటోగ్రాఫర్లు, విద్యార్థులు ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆకాంక్షి ంచారు.

కరీంనగర్ వార్త

డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తాం.



మేయర్ కొలగాని శ్రీనివాస్.

డంపింగ్ యార్డును తనిఖీ చేసి పరిశీలన... డంపు యార్డులో చెలరేగుతున్న మంటలు, పొగలను అదుపు చేయించిన మేయర్

. కరీంనగర్ ప్రభాతవార్త :

దశాబ్దాలుగా పేరుకు పోయిన డంపింగ్ యార్డు చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి లో భాగంగా శనివారం పలువురు కార్పోరేటర్లు, అధికార సిబ్బంది తో కలిసి డంపింగ్ యార్డును సందర్శించి... క్షేత్ర స్థాయిలో పరిస్థితులను తనిఖీ చేసి పరిశీలించారు. డంపింగ్ యార్డులో చెలరేగుతున్న మంటలను, పొగను అదుపు చేసేందుకు స్థానికంగా ఉండి అధికారులు సిబ్బంది తో తక్షణ చర్యలు చేపట్టారు. మున్సిపల్ వాటర్ ట్యాంకర్లకు మోటార్ ప్రెషర్ పంపులను అమర్చి... చెలరేగుతున్న మంటలను అదుపు చేయించారు. పూర్తి స్థాయిలో మంటలు, పొగలు ఆర్పేందుకు సిబ్బందిని బృందాలుగా నియమించి... సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం అందించి... మంటలు ఆర్పేందుకు సహాయక చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సంధర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ.... కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని తెలిపారు. గత 40 నుంచి 50 ఏళ్లుగా డంపింగ్ యార్డు లో 5 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా చెత్త పేరుకుపోయిందని...దీంతో చుట్టు పక్కల ప్రాంతాల ప్రజలు పొగ, దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా డంపు యార్డు సమస్యకు ముగింపు పలకడమే తమ పాలకవర్గం ప్రధాన లక్ష ్యమని స్పష్టం చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారం తో స్వచ్ఛభారత్ మిషన్ కింద రూ. 17 కోట్లతో బయోమైనింగ్ పనులు చేసేందుకు టెండర్ ప్రక్రియ పూర్తి చేశామన్నారు. త్వరలోనే బయోమైనింగ్ ప్రక్రియ కు సంబంధించి 4 యంత్రాలను ఏర్పాటు చేసి పనులు ప్రారంభం చేస్తామని స్పష్టం చేశారు. 6 నుండి 7 నెలల వ్యవధిలోనే దాదాపు 2 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను బయోమైనింగ్ ద్వారా వేగవంత చేస్తామన్నారు. కొత్తగా వచ్చే చెత్త ద్వారా గతంలోనే స్మార్ట్ సిటీలో ప్రారంభం చేసిన బయోమైనింగ్ ప్రక్రియ ఆలస్యం అవుతుందని తెలిపారు. అంతే కాకుండా బండి సంజయ్ కుమార్ గారి సహకారంతో మరో 20 కోట్లు తెచ్చేందుకు చర్యలు తీస్కుంటూ...ప్రణాళిక ప్రకారం తమ పాలకవర్గం ముందుకు సాగుతుందని తెలిపారు. బండి సంజయ్ కుమార్ చొరవ ద్వారా కరీంనగర్ ను అర్బన్ చాలేంజ్ ఫండ్ స్కింలో చేర్చి... 840 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. అందులో డంపింగ్ యార్డు సమస్య శాశ్వత పరిష్కారం కు సాలిడ్ వేస్టు మేనేజ్మెంట్ కింద రూ. 80 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న చెత్తను ప్రక్షాళన చేయడంతో పాటు కొత్తగా రోజు వచ్చే చెత్తను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహణ చేపట్టేలా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.. కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ సహకారంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో నిధులు సమకూర్చి, ఏడాది వ్యవధిలో డంపింగ్ యార్డ్ సమస్యకు ముగింపు పలుకుతామని తెలిపారు.ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటానికి, నగరంలో పారిశుధ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు మెరుగు పరుస్తుంది... తమ పాలకవర్గం ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. చుట్టు ప్రక్కల ప్రజల దీర్ఘకాల సమస్యను శాశ్వతంగా పరిష్కారం చేయడంలో మా పాలకవర్గం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు మాసం గణేష్, పిపిఏ చంద్ర, తోట అనిల్, మేకల వెంకటేష్ది, శెట్టి వసంత లక్షీ ్మ భూమయ్య, నాయకులు బండారి గాయత్రి, వెంకట్ రెడ్డి, మొండయ్య తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు

హుజురాబాద్ సబ్ డివిజన్ వ్యాప్తంగా పూల పండుగ సందడి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

తెలంగాణ సంస్కృతికి ప్రతీక, హిందువులు అత్యంత పవిత్రంగా జరుపుకునే బతుకమ్మ పండుగ వేడుకలు కరీంనగర్ జిల్లా హుజురాబాద్ సబ్ డివిజన్ వ్యాప్తంగా శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. తొమ్మిది రోజుల పాటు సాగే సద్దుల బతుకమ్మ ఉత్సవాలు మొదటి రోజైన ఖిఎంగిలి పూల బతుకమ్మఖితో ఘనంగా మొదలయ్యాయి. హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్, సైదాపూర్, శంకరపట్నం మండలాల్లోని మహిళలు, యువతులు, చిన్నారులు పెద్ద ఎత్తున ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని మహిళలు గునుగు, తంగేడు, బంతి, చామంతి, రుద్రాక్ష, పట్టుకుచ్చులు తదితర తీరొక్క పువ్వులను కొనుగోలు చేసి ఆకర్షణీయంగా బతుకమ్మలను పేర్చారు. గౌరమ్మను (దుర్గా దేవిని) ప్రతిష్టించి తమ కుటుంబాన్ని, మాంగల్యాన్ని చల్లగా చూడాలని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం వేళ రంగురంగుల సంప్రదాయ దుస్తులు ధరించిన మహిళలు తమ బతుకమ్మలతో నిర్ణీత వేదికల వద్దకు చేరుకున్నారు. ఖిబతుకమ్మ.... బతుకమ్మ ఉయ్యాలో.... బంగారు బతుకమ్మ ఉయ్యాలో....ఖి అంటూ లయబద్ధంగా చప్పట్లు కొడుతూ, పాటలు పాడుతూ సందడి చేశారు. అనంతరం తాము ఇళ్ల వద్ద తయారుచేసిన ఫలహారాలను ఒకరికొకరు ఆత్మీయంగా పంచుకున్నారు.జమ్మికుంట పట్టణంలోని విశ్వేశ్వర ఆలయం (శివాలయం), హౌసింగ్ బోర్డ్ కాలనీలోని షిర్డీ సాయిబాబా ఆలయం, ఆంజనేయ స్వామి ఆలయం, డిగ్రీ కళాశాల మైదానం, ఆబాది జమ్మికుంట శివాలయం వద్ద వేలాది సంఖ్యలో మహిళలు తరలివచ్చి వేడుకలు జరుపుకున్నారు. అటు



హుజురాబాద్ పట్టణంలోని శివాలయం, మామిండ్ల వాడ, విద్యానగర్, కాకతీయ కాలనీ, పద్మా నగర్, సంతోషిమాత దేవాలయం, హనుమాన్ దేవాలయం, ఇందిరానగర్, దమ్మక్క పేట, ఇప్పల నర్సింగాపూర్, బోర్నపల్లి తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన బతుకమ్మ వేదికల వద్ద కోలాహలం నెలకొంది. మున్సిపాలిటీల ఆధ్వర్యంలో పకడ్బందీ ఏర్పాట్లు....మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా హుజురాబాద్, జమ్మికుంట మున్సిపల్ పాలకవర్గాలు, అధికారులు బతుకమ్మ వేదికల వద్ద భారీ ఏర్పాట్లు చేశారు. మైదానాలను శుభ్రం చేయించి, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ (దిలీప్), హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని, వైస్ చైర్ పర్సన్ గూడూరి అంజలి, కమిషనర్ బి. కిషన్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు ఈ ఏర్పాట్లను పర్యవేక్షి చారు.ఉత్సవాల్లో శాంతి భద్రతలకు ఎలాంటి భంగం వాటిల్లకుండా ఏసిపి వాసంశెట్టి మాధవి ఆధ్వర్యంలో హుజురాబాద్ టౌన్ సిఐ టి. కరుణాకర్, జమ్మికుంట సిఐ ఎస్. రామకృష్ణ గౌడ్, పోలీస్ సిబ్బంది వేదికల వద్ద పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు.

నేడు హుజురాబాద్ లో బాలగోపాల్ సంస్మరణ సభ

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

ఈనెల 11వ తేదీ ఆదివారం హుజురాబాద్ వివిఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగే పౌర హక్కుల సంఘం నాయకులు బాలగోపాల్ 17 వ సంస్మరణ సభను విజయవంతం చేయాలని మానవ హక్కుల వేదిక, దళిత, ప్రజా సంఘాల నాయకులు అన్నారు.ఈ సంస్మరణ సభలోఫత్తీస్ ఘడ్ హైకోర్టు న్యాయవాది, సామాజిక, హక్కుల కార్యకర్త బేలా భాటియా, మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు డాక్టర్ ఎస్. తిరుపతయ్య, జేఏసీ నాయకులు ఆవునూరు సమ్మయ్య, న్యాయవాది, టిజేఎస్ రాష్ట్ర నాయకులు ముక్కెర రాజు, భారత్ బచావో నాయకులు భీమోజు సదానందం, పొడిశెట్టి వెంకట్రాజం, రచయిత ఇమ్మడి సంపత్ కుమార్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కాయిత రాములు, డిటిఎఫ్ నాయకులు పి. ఈశ్వర్ రెడ్డి, వేల్పుల రత్నం, తెలంగాణ హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు గుంటి సామ్రాజ్యం, గాయకులు రామంచ భరత్, తెలంగాణ సాంస్కృతిక సమాఖ్య నాయకులు బాబ్జీ తదితరులు పాల్గొంటారని నిర్వాహకులు వేల్పుల ప్రభాకర్, టిఎస్ సింగ్ లు తెలిపారు.

రైతంగ సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

వరి వంట సాగుకై ఎస్ఆర్ఎస్పి విడుదల చేయాలని కోరిన

రైతులుసీఎం కు తెలపగానే విడుదల చేయాలని ఉన్నతాధికారులకు ఆదేశాలు

ఎల్ నినో ప్రభావంతో రైతులు జాగ్రత్తగా ఉండాలి వచ్చే పంటలలోవరి సాగు చేయవద్దు ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలి

రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్

రైతాంగ సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రైతులు అడిగిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి ఎస్ఆర్ఎస్ నీరు విడుదల చేయాలని ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ డిసిసి అధ్యక్షులు నందయ్యతో కలిసి శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మ ణకుమార్ మాట్లాడుతూ రైతాంగ సంక్షేమానికి వారు అభివృద్ధికై కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. రైతంగం ఎక్కువ శాతం వరి పంట సాగు చేశారని ఎల్ నినో ప్రభావంతో నీటి కొరత ఏర్పడదని, వరి పొలాలు ఎండిపోతున్నాయని రైతులు సంబంధిత ఎమ్మెల్యేలకు మంత్రులకు తెలపడంతో, మంత్రి శ్రీధర్ బాబు ఎమ్మెల్యేలు సంజయ్ కుమార్ ఆది శ్రీనివాస్ నాతో కలిసి వరి పొలాలకు ఎస్సారెస్పీ నీరు విడుదల చేయాలని రైతులు కోరుతున్నారని సీఎం రేవంత్ రెడ్డికి విషయం తెలుపగా వెంటనే ఎస్ ఆర్ ఎస్ పి ఉన్నతాధికారుల తో మాట్లాడి నీరు విడుదల చేయించారని పేర్కొన్నారు. ఎల్ నినో ప్రభావం వచ్చే జూన్ వరకు ఉంటుందని రైతులు వచ్చే పంట లో వరి సాగు



చేయవద్దని ఆరితడు పంటలు వేసుకోవాలని నీరు తక్కువగా వాడే పంటలు వేసుకుంటే ఎలాంటి ఇబ్బందులు ఉండవని పేర్కొన్నారు. రైతాంగ సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. జిల్లాలో మూడు లక్షల ఎకరాల పైన వరి సాగు చేయడంతో నీటి కరువు ఎక్కువగా ఏర్పడిందని ఇట్టి విషయాన్ని అధిగమించడానికి వెంటనే ఎస్ఆర్ఎస్పినీరు విడుదల చేయడం జరిగిందని పేర్కొన్నారు. రైతాంగం వాతావరణ పరిస్థితులు అనుకూలంగా పంటలు సాగు చేయాలని వచ్చే యాసంగి పంట లో ఎక్కువగా వరి సాగు చేయకుండా ఆరు తడి పంటలు వేసుకోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ సమీండ్ల వాణి శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ గడ్డం నారాయణరెడ్డి పిఎసిఎస్ చైర్మన్ కొలువురు దామోదర్ రావు , మాజీ మున్సిపల్ చైర్మన్ అడ్వాల జ్యోతి లక్ష్మ ణ్ కాంగ్రెస్ నాయకులు గిరి నాగభూషణం బండ శంకర్ గట్టు సతీష్ మూసుకు నారాయణరెడ్డి, మన్సూర్, తదితరు పాల్గొన్నారు

మున్నూరు కాపులు అన్ని రంగాలలో ముందు ఉండాలి

కరీంనగర్, ప్రభాత వార్త :

మున్నూరు కాపులు ఐక్యంగా ముందుకు సాగి అన్ని రంగాలలో ముందు ఉండాలని మున్నూరు కాపు సంఘం అపెక్స్ కమిటీ చైర్మన్,కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి ్నబడి సంజయ్ కుమార్ అన్నారు.మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో శనివారం కరీంనగర్ లోని చైతన్యపురిలోని మహాశక్తి ఆలయంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో మున్నూరు కాపు కుల అభివృద్ధిపై రాబోయే రోజుల్లో చేయబోయే కార్యక్రమాలపైకేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తో చర్చించడం జరిగింది.ఈ సందర్భంగా అయన మాట్లాడుతు మున్నూరు కాపు లు ఐక్యంగా ముందుకు సాగి రాజకీయాలకతీతంగా మున్నూరు కాపుల సంఘటితం కోసం ఒకే తాటి పైకి తీసుకువెళ్లేందుకు కృషి చేయాలన్నారు.



తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపులు కుల అభివృద్ధికి ఐక్యతకు సంక్షేమం కోసం తోడ్పడాలని అన్నారు.ఈ కార్యక్రమంలోమున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పుట్ట పురుషోత్తం, జిల్లా అధ్యక్షులు బొమ్మ రాధాకృష్ణ, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి సత్తినేని శ్రీనివాస్ రాష్ట్ర కార్యదర్శి దామరా కొండా సంతోష్ పటేల్, రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి అనంతుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ వార్త



ఘనంగ ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు.

వీణవంక మండల కేంద్రంతో పాటు మండలములోని 26 గ్రామాల్లో శనివారం ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా మహిళలు,యువతులు బతుకమ్మల తో ఆయా గ్రామాలోని దేవాలయాల ఆవరణలో,చావడిల వద్ద ఆట పాటలతో ఆడి పాడా రు.కాగా ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలకు ఆయా గ్రామాల సర్పంచులు ఏర్పాట్లు చేశారు.

రాగుల శిరీష ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు



.కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త

:తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సందర్భంగా కరీంనగర్ ముకరంపుర లోనివాగేశ్వరి డిగ్రీ కాలేజీలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులుగా ధనలక్షి మ్మ ,డాక్టర్ .మర్రి.మహేష్(వన్ హాస్పిటల్ చైర్మన్), డాక్టర్.హరిత (శ్రీ మేధ హాస్పిటల్), నల్ల లత విశ్వజన్ (ప్రొఫెసర్),అంజలి,స్వప్న,వేణు,జనసేన పార్టీ వీరమహిళలు రజిత రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులపై విషప్రచారం

సిగ్గుచేటుపెన్షన్ భిక్ష కాదు.. ఉద్యోగి హక్కు

ప్రజాపాలనకు వెన్నెముక ప్రభుత్వ ఉద్యోగులు వారి సేవలను కించపరిస్తే సహించేది లేదు

లోక్‌సత్తా జయప్రకాశ్ నారాయణ వ్యాఖ్యలపై జిల్లా ఎంప్లాయీస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి తీవ్ర ఖండన.

.కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త



:ప్రభుత్వ ఉద్యోగుల పెన్షన్, వారి సేవలు, ఆర్థిక భద్రతపై వాస్తవాలను పక్కనపెట్టి, ప్రజల్లో ఉద్యోగుల పట్ల అపోహలు కలిగించే విధంగా వ్యాసాలు రాయడం, వ్యాఖ్యలు చేయడం బాధ్యతాయుతమైన ప్రజాస్వామ్యవాదికి తగదని కరీంనగర్ జిల్లా ఎంప్లాయీస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఒకప్పుడు ఐఏఎస్ అధికారిగా, శాసనసభ్యుడిగా పనిచేసిన అనుభవం ఉన్న లోక్‌సత్తా జయప్రకాశ్ నారాయణ వంటి వ్యక్తి ప్రభుత్వ ఉద్యోగుల కష్టాలను, వారి సేవలను, పదవీ విరమణ అనంతర భద్రత అవసరాన్ని అర్థం చేసుకోకుండా మాట్లాడటం బాధాకరమని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

వనమహోత్సవం టెండర్లలో భారీ అక్రమాలుఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిమాజీ కౌన్సిలర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;

జగిత్యాల మున్సిపాలిటీ పరిధిలో వనమహోత్సవం టెండర్లు,గ్రీన్ బడ్జెట్ వినియోగం,బయోమైనింగ్ నిర్వహణలో భారీగా అక్రమాలు జరిగాయని,తక్షణమే ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని విచారణ జరిపించాలని మాజీ కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ డిమాండ్ చేశారు.శనివారం ఆమె విజిలెన్స్ డీజీ,మున్సిపల్ కమిషనర్,జిల్లా కలెక్టర్‌కు శనివారంలేఖ ద్వారా ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మున్సిపాలిటీలో కొత్త పాలకవర్గం వనమహోత్సవం పేరుతో లక్ష మొక్కల కొనుగోలుకు పిలిచిన టెండర్లలో తీవ్ర అక్రమాలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు.ఈ అక్రమాలపై సమగ్ర విజిలెన్స్ విచారణ జరిపించి,బయో మైనింగ్,మొక్కల కొనుగోలుకు సంబంధించిన బిల్లుల చెల్లింపులను తక్షణమే నిలిపివేయాలని ఆమె కోరారు. ప్రజాధనాన్ని పక్కదారి పట్టించిన అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, వారిని విధుల నుంచి తొలగించాలని జయశ్రీ డిమాండ్ చేశారు.

పెద్దపల్లిలో కమలం
గెలవకపోతే గుండు చేయించుకుంటా!

బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్ర సంజీవరెడ్డి సంచలన సవాల్..

అభ్యర్థి ఎవరైనా గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపు

పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లి నియోజకవర్గంలో రాబోయే ఎన్నికల్లో కమలం వికసించి తీరుతుందని, బీజేపీ విజయం సాధించకపోతే గుండు చేయించుకుంటానని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కర్ర సంజీవరెడ్డి సవాల్ విసిరారు. ఎన్నికల్లో గెలుపుపై తమకు పూర్తి నమ్మకం ఉందని ధీమా వ్యక్తం చేశారు. శనివారం పెద్దపల్లిలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన పార్టీ భవిష్యత్ కార్యాచరణ, కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై మాట్లాడారు.

కమలం గెలుపే లక్ష్యం

పెద్దపల్లి గడ్డపై బీజేపీ జెండా ఎగరడం ఖాయమని సంజీవరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, యువత బీజేపీ వైపు ఆకర్షితులవుతున్నారని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల్లో పార్టీ సాధిస్తున్న విజయాలు తెలంగాణలోనూ అధికారంలోకి వస్తామనే విశ్వాసాన్ని పెంచుతున్నాయని అన్నారు.

అభ్యర్థి ఎవరైనా ఐక్యంగా పనిచేయాలి

ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి ఎంపిక విషయంలో నాయకులు, కార్యకర్తలు వ్యక్తిగత అభిప్రాయాలు, గ్రూపు రాజకీయాలకు తావివ్వకూడదని సంజీవరెడ్డి సూచించారు. అధిష్ఠానం ఎవరికి టికెట్ కేటాయించినా అందరూ ఐక్యంగా పనిచేసి గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ ప్రయోజనాలే ప్రధానంగా భావించి క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకం కావాలని అన్నారు.

రైల్వే అభివృద్ధికి కేంద్రం నిధులు

దేశవ్యాప్తంగా మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని సంజీవరెడ్డి తెలిపారు. పెద్దపల్లి, రామగుండం, కాజీపేట, వరంగల్, హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో రైల్వే స్టేషన్ల ఆధునికీకరణకు కేంద్రం నిధులు కేటాయిస్తోందని వివరించారు.



కాంగ్రెస్, బీఆరఎస్‌పై విమర్శలు

బీఆరఎస్, కాంగ్రెస్ పార్టీలపై సంజీవరెడ్డి విమర్శలు గుప్పించారు. ఆ పార్టీలు కొన్ని సామాజిక వర్గాల ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తున్నాయని ఆరోపించారు. బీసీలు, పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి బీజేపీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలపై కూడా విమర్శలు చేశారు.

ఓటర్ల జాబితా సవరణపై ప్రశ్నలు

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎసఐఆర్)పై కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలను సంజీవరెడ్డి ఖండించారు. మృతుల పేర్లతో కొనసాగుతున్న ఓట్లు, నకిలీ ఓట్ల తొలగింపును ఎందుకు వ్యతిరేకిస్తున్నారని ప్రశ్నించారు. ఓటర్ల జాబితా పారదర్శకంగా ఉండేందుకు చేపట్టే చర్యలకు మద్దతు ఇవ్వాలని అభిప్రాయపడ్డారు.

ఎస్టీ మోర్చా నూతన కమిటీ ప్రకటన

సమావేశంలో బీజేపీ ఎస్టీ మోర్చా పెద్దపల్లి జిల్లా కమిటీ నూతన పదాధికారులను ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడు కర్ర సంజీవరెడ్డి, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు అరుణ్ రామ్ జా నియామక పత్రాలను అందజేశారు. జిల్లా ఉపాధ్యక్షులుగా జి. సురేష్ నాయక్, లింగం నాయక్, విజయ; ప్రధాన కార్యదర్శులుగా జి. రమేష్, బలవంత్ అనిల్ నాయక; కార్యదర్శులుగా ఎస్లావత్ శ్రీనివాస్, రాజేష్ రాథోడ్, సమయ్యలను నియమించారు. సోషల్ మీడియా కన్వీనర్లుగా ఎస్లావత్ సతీష్, నేనావత్ అరుణ్‌కుమార; టూర్ అండ్ మానిటరింగ్ కన్వీనర్‌గా లావుడ్యా రాజేష; మన్ కీ బాత్ కన్వీనర్‌గా అజ్మీరా కిరణ్ బాధ్యతలు చేపట్టనున్నారు.

విద్యుత్ కోతలపై బీఆర్ఎస్, రైతుల ఆగ్రహం

బైకు ర్యాలీ, రహదారులపై ధర్నాలు, రాస్తారోకోలు

ఓదెల,ప్రభాతవార్త: ఓదెల మండలంలో వ్యవసాయానికి సరిపడా విద్యుత్ సరఫరా లేకపోవడం, లోవోల్టేజీ సమస్యలతో పంటలు ఎండిపోయే ప్రమాదం ఏర్పడటంతో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓదెల మండల కేంద్రంలో శనివారం రైతులు జగదంబ సెంటర్ నుండి సబ్ స్టేషన్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి విద్యుత్తు సబ్ స్టేషన్ ముట్టడించి ధర్నా,రాస్తారోకో చేశారు పంటలు చేతికొచ్చే కీలక సమయంలో విద్యుత్ కోతలు విధించడంతో సాగునీరు అందక అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం 24 గంటల విద్యుత్ సరఫరా చేసింది అదే విధంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నామని ప్రకటిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయని రైతులు ఆరోపించారు. విద్యుత్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు నిలిచిపోతుందో తెలియని పరిస్థితి నెలకొందని, లోవోల్టేజీ కారణంగా వ్యవసాయ మోటార్లు కాలిపోవడం అలాగే ట్రాన్స్ఫార్మర్లు కాలిపోవడం జరుగుతుందని దీంతో పంటలకు సకాలంలో నీరందక నష్టపోయే పరిస్థితి ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ నాయకులు, రైతులు మాట్లాడుతూ విద్యుత్ సరఫరాలో అంతరాయాలను వెంటనే తొలగించి, తమ సమస్యలను పరిష్కరించాలని వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరాయంగా సరఫరా చేయాలని, లోవోల్టేజీ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని పంటలు చేతికొచ్చే సమయంలో విద్యుత్ కోతలు విధించకుండా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసి సీనియర్ లైన్మెన్ రాజయ్యకు వినపత్రం అందజేశారు సాగునీరు అందక పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని దీనిని ప్రభుత్వం వెంటనే సమస్య పరిష్కారం చేసి విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఏంసి మాజీ డైరెక్టర్, బి ఆర్ ఎస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, రైతులు బోడకుంట నరేష్, పోలోజు రమేష్, బుద్దే కుమార్, చింతం వెంకటస్వామి, చింతం మొగిలి, బోడ కుంట మహేందర్,భోగి సదానందం బోడకుంట బాలరాజు, రాచర్ల కుమార్, నాగపురి పైడి, మార్క రమేష్, సూత్రాల శ్రావణ్,గడ్డం శ్యామ్, కొండ్ర రవి, రామచంద్రం, బుద్దే కొమురయ్య, ఇతర రైతులు పాల్గొన్నారు





ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు

ఓదెల,ప్రభాతవార్త: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా, ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతి ఆరాధనకు ప్రతిరూపంగా నిలిచే బతుకమ్మ పండుగ సంబరాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. బొడ్డెమ్మతో మొదలైన బతుకమ్మ వేడుకల్లో భాగంగా శనివారం ఓదెల మండల వ్యాప్తంగా మహిళలు ఎంగిలిపూల బతుకమ్మను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే పాటలు పాడుతూ ఉత్సాహంగా బతుకమ్మ ఆడారు. ఎంగిలిపూల బతుకమ్మకు వీడ్కోలు పలుకుతూ నిమజ్జనం చేశారు. గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొనడంతో మహిళలు, స్థానికులు ఆనందోత్సాహాల మధ్య వేడుకల్లో పాల్గొన్నారు.

అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం విజయవంతం చేయాలి

సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్.

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త: ఈ నెల 12 సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు జగిత్యాల పట్టణం లోని కలెక్టరెట్ సమీపంలో ఉన్న ఎల్. జీ. గార్డెన్స్ లో జరిగే అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం వేడుకలను విజయవంతం చేయాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ పిలుపు నిచ్చారు. శనివారం ఆయన అసోసియేషన్ కా ర్యాలయంలో వేడుకల సమాయత్త సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లాలోని జగిత్యాల ఎమ్మెల్యే ఎం. సంజయ్ కుమార్ తో పాటు జిల్లా సంబందించిన ప్రజా ప్రతినిధులు, కలెక్టర్ సత్యప్రసాద్, జిల్లా సంక్షేమ అధికారి ఆడెపు భాస్కర్ తదితరులు పాల్గొం టారని ఆయన తెలిపారు. నిరాధరణకు గురవుతున్న వృద్ధ తల్లి దండ్రులు హాజరయ్యి తమ సమస్యలు మంత్రులు, అధికారులకు విన్నవించుకొని పరిష్కరించుకునే వీలుంటుందని ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. సి. హన్మంత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాథం, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, అశోక్ రావు, ఎం డీ యాకూబ్, కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం, మెట్ పల్లి అధ్యక్షులు వొజ్జల బుచ్చి రెడ్డి,పట్టణ అధ్యక్షులు మానాల కిషన్,జిల్లా,డివిజన్, మండల గ్రామాల సీనియర్ సిటిజెన్ల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

పెద్దపల్లి వార్త



మెడికవర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

జూలపల్లి,ప్రభాతవార్త: మెడికవర్ హాస్పిటల్, కరీంనగర్ వారి ఆధ్వర్యంలో, ఈ మేరకు శనివారం పెద్దాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో ఉచిత ఆరోగ్య శిబిరం ప్రారంభించారు.ఈ శిబిరంలో గ్రామ ప్రజలకు సాధారణ ఆరోగ్య పరీక్షలు,రక్తపోటు (బిపి),షుగర్ పరీక్షలు, ఈసీజీ (గుండె పరీక్ష), ఇతర వ్యాధులకు సంబంధించిన పరీక్షలు నిర్వ హించి, ఉచితంగా వైద్య సలహాలు,మందులు పంపిణీ చేయడం జరిగింది. మెడికవర్ హాస్పిటల్ వైద్య బృందం ప్రజలకు ఆరోగ్య అవగాహన సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తొగరు శ్రీనివాస్, ఉప సర్పంచ్ జే.కే. యాదవ్, వార్డు సభ్యులు తీగల అశోక్, కల్లేపల్లి మహేందర్, గ్రామ పెద్దలు మహమ్మద్ రఫిక్,పెద్దాపూర్ గ్రామ ప్రజలు, పంచాయతీ పాలకవర్గం పాల్గొన్నారు.



ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలుస్తున్న బతుకమ్మ పండుగ.....

పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ

సుల్తానాబాద్, ప్రభాతవార్త: ప్రకృతి ఆరాధనకు, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తోందని ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ అన్నారు. సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో శుక్రవారం ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే మన సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని తెలుసుకొని వాటిని భావితరాలకు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదా యబద్ధంగా బతుకమ్మలను పేర్చి, ఆటపాటలతో సందడి చేశారు. పాఠ శాలలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సి పల్ సునీత, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, పాల్గొన్నారు.

విద్యుత్ కోతలపై బీఆర్ఎస్ భగ్గు..

ఎలిగేడులో కరెంట్ కోతలపై నిరసన

సుల్తానాబాద్/ఎలిగేడు, ప్రభాత వార్త: మండల కేంద్రంలో విద్యుత్ కోతలను నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకులు ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఆదేశాల మేరకు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, పెద్దపల్లి జిల్లా పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్, పెద్దపల్లి మాజీ మున్సిపల్ ఛైర్మన్ దాసరి మమతారెడ్డి ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తానిపర్తి ప్రవంతిమోహన్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి, సుల్తాన్‌పూర్ సర్పంచ్ బాపయ్య, ఉపసర్పంచ్ రమేష్‌రావు, నాయకులు బద్దం తిరుపతిరెడ్డి, పోషాలు, రాజేశం, వినోద్, సంపత్, నారాయణ, సాయినాథ్, సది, కార్తీక్, తేత్‌కుమార్ పాల్గొన్నారు.



సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు

సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి

చొప్పదండి,ప్రభాతవార్త: చొప్పదండి మండలంలోని సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో శుక్రవారం నాడు ముందస్తుగా బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలలో పాల్గొన్న సిద్ధార్థ విద్యా సంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి, డైరెక్టర్ దాసరి స్వప్న రెడ్డి, వివిధ గ్రామాల నుండి బతుకమ్మలను పేర్చి పాఠశాలకు తీసుకువచ్చిన తల్లిదండ్రులకు ఘన స్వాగతాన్ని పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి, కార్యక్రమాన్ని ప్రారంభించారు.తదుపరి వివిధ తరగతులకు చెందిన విద్యార్థులు ఈ కార్యక్రమ ప్రాధాన్యతను గురించి తెలియజేశారు. అనంతరం మన తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే విధంగా వివిధ రంగురంగుల పువ్వులతో నిండిపోయిన బతుకమ్మల చుట్టూ తిరుగుతూ,విద్యార్థుల తల్లులతో కలిసి డైరెక్టర్ సప్న రెడ్డి వేడుకల్లో పాలుపంచుకున్నారు. పాఠశాల అంతా బతుకమ్మ సంబరాలన్నీ ఆటపాటలతో అంబరాన్ని తాకేలా నిండిపోయాయి. తదనంతరం విద్యార్థుల తల్లులు సృజనాత్మకంగా పేర్చుకొని వచ్చిన బతుకమ్మలను ఎంపిక చేసి, వారికి చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి, డైరెక్టర్ స్వప్న రెడ్డి బహుమతులను అందజేసి, అభినందించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ మన ప్రాంతంలోఒక విలక్షణమైన సంప్రదాయంతో కూడి, తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన గొప్ప పండుగ బతుకమ్మ అని తెలిపారు. అన్ని



పండుగలలో,వేడుకలలో దేవుళ్లను పువ్వులతో పూజ చేస్తే, పువ్వులనే పూజించే పండుగ బతుకమ్మ పండుగ అని, అలాంటి బతుకమ్మ పండుగ గురించి మన ప్రాంతంలో ఎన్నో కథనాలు ఉన్నాయని తెలిపారు. మనం దరం మన పూర్వీకులు సూచించిన సంస్కృతి సాంప్రదాయాలను గౌరవిస్తూ, కొనసాగిస్తూ తరువాత తరాలకు కూడా తెలియజేసి, వారిని పాటించేటట్లు చూడాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. అనంతరం డైరెక్టర్ స్వప్న రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యంగా బతుకమ్మ పండుగ స్త్రీల పండుగని, అలాంటి ఈ బతుకమ్మ వేడుకలలో విద్యార్థుల తల్లులతో కలిసి పాల్గొనడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని అన్నారు. అనంతరం తెలంగాణ పండుగ సాంప్రదాయాన్ని అనుసరించి ఆడి పాడి, భక్తిశ్రద్ధలతో గౌరమ్మను పూజించి ఆనందంగా బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, పాల్గొన్నారు.



రేషన్ కార్డు ప్రతి పేదవాడి ఆత్మగౌరవం

చొప్పదండి విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి

చొప్పదండి,ప్రభాతవార్త: మండలంలోని పెద్ద కుర్మపల్లె, రేవెల్లి, దేశాయిపేట గ్రామాలలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరుగగా ఇట్టి కార్యక్రమానికి హాజరైన మండల కాంగ్రెస్ అధ్యక్షులు, చొప్పదండి సింగిల్ విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రేషన్ కార్డు అనేది ప్రతీ పేదవాడు ఆత్మ గౌరవంగా భావిస్తారని కాబట్టి ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన ప్రతి ఒక్కరికీ కార్డు అందించడంతో పాటు సన్న బియ్యంతో వారి కడుపు నింపుతున్నమన్నారు. చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కృషి, పట్టుదలతో మండలం అన్ని రంగాల్లో పక్క దిశగా ముందుకు దూసుకెళ్తుందన్నారు. అనంతరం అధికారులతో కలిసి లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచులు మావురం సుగుణ దామోదర్ రెడ్డి, బందారపు అజయ్ గౌడ్, వడ్లకొండ తిరుమల కొమురయ్య, చొప్పదండి మున్సిపల్ చైర్మన్ వడ్నూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్, కౌన్సిలర్స్ గుర్రం సుజీత్ రెడ్డి, ముద్దం రాజేశ్వరి తిరుపతి గౌడ్, పిట్టల వెంకటేష్, కనుమల్ల రాజశేఖర్, నాయకులు వల్లాల కృష్ణహరి, చేసిన మునిగాల సుధాకర్ గౌడ్, మునిగాల చందు, మునిగాల రాజేందర్, కూకట్ల రాజేష్, పెరుమాండ్ల రవీందర్, కొత్తూరి శంకర్,నల్లాల అఖిల్, పల్లపు కుమార్, మూడు గ్రామాల ప్రజలు నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సిల్వర్ మెడల్ సాధించిన శరణ్య..

రామడుగు, ప్రభాతవార్త : జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న ఎస్ జి ఎఫ్ అండర్ 14 తైక్వాండో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి పోటీలలో రామడుగు మండలం గోపాల్ రావు పేట చెందిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కూతురు పూడూరి శరణ్య సిల్వర్ మెడల్ సాధించింది. ఈ సందర్భంగా మల్లాపూర్ టీజీస్ డబ్యూ ఆరెస్ బాలికల పాఠశాల యాజమాన్యం, తైక్వాండో కోచ్ రాజేందర్, మండల ప్రజలు శరణ్యను అభినందించారు.





సర్పంచ్‌ను పరామర్శించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వివిఆర్..

రామడుగు, ప్రభాతవార్త రామడుగు మండలం మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఒంటెల వెంకటరమణరెడ్డి తల్లి శ్రీరాములపల్లి గ్రామ ప్రస్తుత సర్పంచ్ ఒంటెల సుగుణమ్మ ఇటీవల ప్రమాదవశాత్తు కిందపడి కాలు విరగడంతో శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయి వారి నివాసంలో లో విశ్రాంతి తీసుకుంటున్న సుగుణమ్మను శనివారం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వీర్ల వెంకటేశ్వరరావు పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు వారి వెంట కొక్కరకుంట సింగిల్ విండో చైర్మన్ ఒంటెల మురళీకృష్ణారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రామడుగు మండల శాఖ అధ్యక్షుడు గంట్ల జితేందర్ రెడ్డి, మాజీ జిల్లా రైతుబంధు సమితి సభ్యుడు వీర్ల సంజీవరావు, నాయకులు జూపాక మునిందర్ ఉన్నారు.

కరెంట్ కోతలకు నిరసనగా బిజెపి ఆధ్వర్యంలో ధర్నా....

రామడుగు, ప్రభాతవార్త మండలం లోని రైతులు పడుతున్న కరెంట్ కోతలకు నిరసనగా శనివారం భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు మోడీ రవీందర్ ఆధ్వర్యంలో వెదిరా శ్రీ రోడ్ లో రైతులతో కలిసి బారి నిరసన కార్యక్రమం చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు మేకల ప్రభాకర్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ధగకోరు పాలన నడుస్తుందని,రైతులను కరెంట్ కోతలతో అరిగోస పెడుతున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని విరుచుకుపడ్డారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన విధంగా రైతులకు 24 గంటల విద్యుత్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఉప్పు రాంకిషన్, ఉప్పు శ్రీనివాస్ పటేల్,బండ తిరుపతి రెడ్డి,దళిత మోర్చా మండల ఉపాధ్యక్షుడు కొలపురి రమేష్,మహిళ మోర్చా జిల్లా ఉపాధ్యక్షురా లు మామిడిపెల్లి చైతన్య, మండల ప్రధాన కార్యదర్శిలు పోచంపెల్లి నరేష్, గుంట అశోక్, మండల ఉపాధ్యక్షులు కాడే నర్సింగమ్,దురుశెట్టి రమేష్, సర్పంచ్ దయ్యాల వీరమల్లు, ఉప సర్పంచ్ లు వేముండ్ల కుమార్,కుమ్మరి అనిల్,బీర్ల వినోద్, సంద పలుకల మహేందర్, దయ్యాల రాజు, జంగిలి కరుణాకర్,ఎడవెల్లి రాం,ఎడవెల్లి లక్ష్మణ్,బండారి శ్రీనివాస్,మాడిశెట్టి అనిల్, ఐ తరవేని శ్రీను, పూరెళ్ల రాజశేఖర్ మాడిశెట్టి జయంత్,కడారి శ్రీను పాల్గొన్నారు.



చొప్పదండి వార్త



శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు

చొప్పదండి,ప్రభాతవార్త: చొప్పదండి పట్టణంలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాల లో శనివారం ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని కళాశాలలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా విద్యార్థినులు అందంగా బతుకమ్మలను అలంకరించి, బతుకమ్మ పాటలు, ఆటలతో ఉత్సాహంగా సంబరాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ అమిరిశెట్టి రత్నాకర్ రెడ్డి, డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ గుండేటి వెంకట రమణ, డైరెక్టర్లు పంతగాని అనిల్ కుమార్, వెంగల హరిప్రసాద్ పాల్గొన్నారు. అలాగే ఉపాధ్యాయులు స్వప్న, జగన్, రాజేశం, రేఖ, మోనిక, వందన, సంధ్యా, సతీష్, విద్యార్థులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం మాట్లాడుతూ, విద్యార్థులకు విద్యతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించడం ఎంతో ముఖ్యమని తెలిపారు. ఇలాంటి పండుగల ద్వారా విద్యార్థుల్లో ఐక్యత, సాంస్కృతిక విలువలు, సంప్రదాయాల పట్ల గౌరవం పెంపొందుతాయని పేర్కొన్నారు.



ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడిగా మనోహర్

గంగాధర,ప్రభాతవార్త : గంగాధర మండలం మల్లాపూర్ గ్రామం ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడిగా పిట్టల మనోహర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా ఎన్నం సురేష్, కార్యదర్శిగా కోలా మహిపాల్, క్యాషియర్‌గా కోలా అజయ్, జాయింట్ సెక్రటరీగా శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులకు, యూనియన్ అభివృద్ధికి, ట్రాక్టర్ యజమానుల సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపారు.

వార్డు మెంబర్లుకు గౌరవ వేతనం చెల్లించాలి...

వార్డు సభ్యులు మామిడి దిలీప్ కుమార్..

రామడుగు, ప్రభాతవార్త తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వార్డు సభ్యుల కు నెలకు 3000 రూపాయల గౌరవ వేతనం అందించాలని రామడుగు మండలకేంద్రానికి చెందిన 10వ వార్డు సభ్యులు మామిడి దిలీప్ కుమార్ విలేకరుల సమావేశం లో ప్రభుత్వాన్ని కోరారు.వార్డు సభ్యులు కు ప్రత్యేక నిధులు కేటాయించాలని ప్రతి వార్డు సభ్యులు కు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, శిలాపలకాలలో ప్రోటోకాల్ పరంగా స్థానిక వార్డు సభ్యులు పేర్లను ముద్రించాలని,అలాగే ఎవరైనా వార్డు సభ్యులు మరణిస్తే అతని ఫ్యామిలీనీ ఆదుకునే విధంగా 5 లక్షల భీమా సౌకర్యం కల్పించాలన్నారు.



కరెంటు సమస్యలు తీర్చాలని వెంకట్రావు పల్లి సబ్ స్టేషన్ వద్ద బి ఆర్ ఎస్ ఆందోళన

బోయిన్ పల్లి ప్రభాత వార్త

రైతులకు కరెంటు సమస్యలను తీర్చాలని కోరుతూ ప్రభుత్వ తీరును ఎండగడుతూ బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బోయిన్ పల్లి మండలం లోని వెంకట్రావుపల్లి సబ్స్టేషన్ ముందు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కరెంటు సమస్యలు తీవ్రం అయ్యాయని రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే కరెంటు సమస్యను తీర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులుమాజీ జడ్పిటిసి కోనుకటి లచ్చిరెడ్డి, కొంకటి శేఖర్, గుంటి శంకర్, నిలోజిపల్లి గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్ మానువాడ గ్రామ సర్పంచ్ కట్ట గోవర్ధన్ గౌడ్, నాయకులు కొనుకటి నాగయ్య, ముద్దం



రవీందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్,బూర్గుల నందయ్య, కరుణాకర్,రాజు,కన్నం సాగర్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

పీఎం ఈ విద్యా ఛానెళ్ల కోసం ఉపాధ్యాయులకు సాంకేతిక శిక్ష

హైదరాబాద్‌లో నిర్వహించిన శిక్షణలో పాల్గొన్న చందుర్తి ఉపాధ్యాయులు

చందుర్తి: ప్రభాతవార్త

విద్యార్థులకు సాంకేతికత ఆధారంగా నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో పీఎం ఈ విద్యా డిటిహెచ్ ఛానెళ్ల కోసం పాఠ్యాంశాల రూపకల్పనపై ఉపాధ్యాయులకు నాలుగు రోజుల పాటు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అక్టోబర్ 6 నుంచి 9వ తేదీ వరకు హైదరాబాద్‌లతోని టీసాట్ కార్యాలయంలో సిఐఈటి, ఎస్సీ ఈఆర్టీ తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులకు పాఠ్యాంశాలకు అనుగుణంగా స్క్రిప్ట్ రచన, స్టోరీబోర్డ్ రూపకల్పన, ప్రీప్రొడక్షన్, ప్రొడక్షన్, పోస్ట్‌ప్రొడక్షన్ ప్రక్రియలపై ఎస్సీ ఈఆర్టీ ప్రొఫెసర్లు,నిపుణులు అవగాహన కల్పించారు. శిక్షణలో భాగంగా ఉపాధ్యాయులచే స్వయంగా విద్యా వీడియోలను రూపొందించి, బోధనలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించే విధానాలను అభ్యసింపజేశారు.రాజన్న సిరిసిల్ల జిల్లా నుంచి చందుర్తి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు కాపిల్ల నరేష్, జోగాపూర్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు అంజయ్య, తిమ్మాపూర్



ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు స్వరాజ్యలక్ష్మి ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమంలో ఎస్సీ ఈఆర్టీ తెలంగాణ డైరెక్టర్ గాజర్ల రమేష్, టీసాట్ సీఈఓ వేణుగోపాల్, తెలంగాణ పీఎం ఈ విద్యా కోఆర్డినేటర్ కోమల్ అరోరా చేతుల మీదుగా ఉపాధ్యాయులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. శిక్షణ ద్వారా డిజిటల్ సాంకేతికతను ఉపయోగించి ఆకర్షణీయమైన, నాణ్యమైన బోధనా వీడియోలను రూపొందించడంతో పాటు, రాష్ట్రంలోని విద్యార్థులకు నాణ్యమైన డిజిటల్ విద్యను మరింత చేరువ చేయడానికి ఉపాధ్యాయులకు అవసరమైన నైపుణ్యాలు లభించాయని ఉపాధ్యాయులు తెలిపారు.

గౌడ కులస్తుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలి

గౌడ రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్

బోయిన్ పల్లి ప్రభాత వార్త

తెలంగాణ రాష్ట్రంలో గౌడ సామాజిక వర్గం సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని గౌడ రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో గౌడ కార్మికులు చాలా సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. రాష్ట్రంలో గౌడ విద్యార్థులకు ప్రత్యేక స్కాలర్షిప్లను విడుదల చేయాలని, విద్యార్థిని, విద్యార్థుల విదేశీ విద్యకు ప్రత్యేక నిధిని కేటాయించాలని, గౌడ కార్మికులు తాటి చెట్టు పై నుండి పడి మృతి చెందితే 25 లక్షల నష్ట పరిహారం చెల్లించాలని, గౌడ కార్మికులకు ఎలక్ట్రానిక్ బైక్ లను మంజూరు చేయాలని, ప్రతి మండల కేంద్రంలో నీరా సెంటర్లను ఏర్పాటు చేయాలని, గౌడ యువతకు గౌడ కార్పొరేషన్ ప్రత్యేక రుణాలు అందజేసి వ్యాపారంలో ముందడుగు వేసేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేయాలని కోరారు. నిరుద్యోగ గౌడ యువతకు ప్రత్యేకమైన



శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట రాష్ట్ర కార్యదర్శి బత్తిని అనిల్ గౌడ్ , రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల సాంబయ్య గౌడ్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మూల కరుణాకర్ గౌడ్, బోయిన్ పల్లి మండల అధ్యక్షులు తాళ్లపల్లి గణేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మల్లారం రోడ్డుకు మోక్షం

ఎమ్మెల్యే ఆదేశాలతో గుంతలకు చెక్

వేములవాడ రూరల్ ప్రభాత వార్త

వేములవాడ పట్టణంలోని మల్లారం ప్రధాన రహదారిపై గుంతల సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. ఎస్సారార్ ఫంక్షన్ హాల్ సమీపంలోని వంతెన వద్ద రహదారిపై భారీ గుంతలు ఏర్పడటంతో వాహనదారులు, బాటసారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రమాదాలు జరిగే అవకాశం ఉండటంతో ప్రజలు ఆందోళన చెందారు.ప్రజల ఇబ్బందులను గుర్తించిన మల్లారం గ్రామ సర్పంచ్ సంగం అర్పిత వీరారెడ్డి వెంటనే స్పందించి, సమస్యను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే రోడ్లు, భవనాల శాఖ అధికారులకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు.దీంతో శనివారం అధికారులు రంగంలోకి దిగి ట్రాక్టర్ల సహాయంతో మట్టి, కంకర వేసి గుంతలను పూడ్చి రహదారిని చదును చేయించారు. మరమ్మతులు చేపట్టడంతో వాహనదారుల రాకపోకలు సులభతరమయ్యాయి. రహదారి సమస్యను పరిష్కరించేందుకు చొరవ చూపిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,



సర్పంచ్ సంగం అర్పిత వీరారెడ్డికి స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

వేములవాడ వార్త



గల్ఫ్ బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి

మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య

చందుర్తి ప్రభాతవార్త

చందుర్తి మండల కేంద్రానికి చెందిన చిలుక రవి (45) 15 రోజుల క్రితం గుండెపోటుతో దుబాయిలో మృతి చెందగా రవి మృతదేహం శుక్రవారం చందుర్తికి చేరుకుంది. నిరుపేద రవి కుటుంబం రెక్కడుతే కానీ డొక్కాడదని రవికి భార్య. ఒక కుమారుడు కూతురు ఉన్నారని గల్ఫ్ బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య అన్నారు. వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్. కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రత్యేక చొరవ తీసుకొని నిరుపేద గల్ఫ్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని పెంటయ్య కోరారు .

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం


కాంగ్రెస్ సోషల్ మీడియా నాయకులు జాగిరి వెంకటేష్ గౌడ్

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయిన్ పల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ సోషల్ మీడియా నాయకులు జాగిరి వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుంది అని అన్నారు.దేశం లో ఓటు చోరీ పెరిగి పోయింది అని బీజేపీ ప్రభుత్వం కేంద్రం లో విఫలం అయింది అని దుయ్యబట్టారు.రోజు రోజు కు దేశం లో జనాకర్షణ నేతగా రాహుల్ గాంధీ ఎదుగుతున్నారు అని కేంద్రం లో రాబోవు రోజుల్లో కాంగ్రెస్ వస్తుంది అని రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని పేర్కొన్నారు.

ఘనంగా ఆత్మ కమిటీ సభ్యుడి గుడి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు



బోయిన్ పల్లి ప్రభాత వార్త

మండల సమన్వయ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఆత్మ కమిటీ మెంబర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.బోయిన్ పల్లి మండలం తడగొండ గ్రామ సింగిల్ విండో డైరెక్టర్, ఆత్మ కమిటీ మెంబర్ గుడి శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు సందర్భంగా శనివారం మండల కేంద్రంలో రెడ్డి సంఘం సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల రెడ్డి సంఘం సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక ఎంగిలిపూల బతుకమ్మ

విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం అధ్యక్షులు పాములపర్తి వేణుగోపాల చారి

బోయిన్ పల్లి ప్రభాత వార్త



తెలంగాణ రాష్ట్ర సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక ఎంగిలిపూల బతుకమ్మని విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం అధ్యక్షులు బ్రహ్మశ్రీ పాములపర్తి వేణుగోపాల చారి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంగిలిపూల బతుకమ్మ యొక్క గౌరవ ప్రతిష్టను తెలియజేశారు. విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాలలో పాల్గొన్నారు. ఎంగిలిపూల బతుకమ్మ చాలా గొప్ప విశిష్టత తెలంగాణ రాష్ట్రంలో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ పోటీలకు చందనాపూర్ విద్యార్థులు ఎంపిక

రామగిరి ప్రభాతవార్త

జవాహర్ లాల్ నెహ్రూ స్టేడియం లో ఈనెల 4న నిర్వహించిన ఎస్ జి ఎఫ్ ఫుట్ బాల్ పోటీలలో రామగిరి మండలం చందనాపూర్ జెడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభకనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారనీ ఏంఈవో ఎలగందుల కొమురయ్య తెలిపారు. అండర్ 17 బాలుర విభాగం లో 9వ తరగతి చదువుతున్న ఆర్ సుధీర్ కుమార్, మరియు యూ. అఖిలేష్ అండర్ 14 బాలుర విభాగం లో జరిగిన ఫుట్ బాల్ ఎంపిక పోటీలలో అద్భుతమైన ప్రతిభను కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపికవడం పట్ల మండల విద్యాధికారి కొమురయ్య, పాఠశాలప్రధానోపాధ్యాయురాలు ఎం, లక్షి ్మ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సయ్యద్ ఖాజాబీ, గ్రామ సర్పంచ్ కొండ మంజుల శ్రీనివాస్ పటేల్



విద్యార్థులను అభినందించారు. అలాగేరాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని వారు ఆకాంక్షి ంచారు.

ఆర్జి త్రీ, ఏపీఏ ఏరియాలో పర్యటించిన ప్రొఫెసర్ డాక్టర్ సుదీప్త ముఖోపాధ్యాయ

రామగిరి ప్రభాతవార్త

సింగరేణి రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో శనివారం పశ్చిమ బెంగాల్ చెందిన ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ నుండి సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ సుదీప్త ముఖోపాధ్యాయ పర్యటించారు.ముందుగా జిఎం కార్యాలయం నందు రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ తోపాటు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.తదుపరి జిఎం కార్యాలయం నందు మొక్కను నాటారు.ఈ సమావేశంలోరాగుండం కోల్ మైన్ కు సంబంధించి, పర్యావరణ పరంగా తీసుకుంటున్న చర్యలపైచర్చించారు.సంబంధిత అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఏరియాలో పర్యావరణ పరిరక్షణకు తీసుకుంటున్న చర్యల గురించి వారికి వివరించారు.అనంతరం రామగుండం కోల్ మైన్ క్లోజర్ యాక్టివిటీస్ క్రింద ఉన్న ఓసిపి1, ఓసిపి2 ఉపరితల గనుల తో పాటు ఏ ఎల్ పి, జిడికే 10 ఇంక్లైన్, వకీల్ పల్లి గనులను సందర్శించి నాటిన మొక్కలను, గనుల ఆవరణలో పర్యావరణ పరంగా తీసుకుంటున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరంగా ఉపరితల గనులలో, గనుల ఆవరణలో చేపడుతున్న పనులు బాగున్నాయని, ముమ్ముందు ఇలాగే



కొనసాగించాలని, పర్యావరణాన్ని కాపాడడానికి తగిన చర్యలను చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్వోటు జిఎం ఎం.రామ్మోహన్, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, మేనేజర్లు రావుల పాపయ్య, భరత్ కుమార్, పర్యావరణ అధికారులు కిషన్, ప్రశాంత్ జీవన్, కార్పొరేట్ పర్యావరణ విభాగం అధికారులు రవీంద్రనాథ్, తిరుపతి, శంకర్ తోపాటు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు

అత్యవసర కేసులకు తక్షణ స్పందన తప్పనిసరి

జిల్లా కోఆర్డినేటర్ జంపాల కుమారస్వామి ముత్తారం 108 సేవలపై పర్యవేక్ష

ముత్తారం, ప్రభాతవార్త:

అత్యవసర కేసులకు తక్షణ స్పందన తప్పనిసరని జిల్లా కోఆర్డినేటర్ జంపాల కుమారస్వామి అన్నారు. ముత్తారం మండలంలో 108 అంబులెన్స్ సేవలు సక్రమంగా అందుతున్నాయా అనే అంశంపై పెద్దపల్లి జిల్లా కో ఆర్డినేటర్ జంపాల కుమారస్వామి ముత్తారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో శనివారం ఆకస్మిక తనిఖీ నిర్వహించి వివరాలు పరిశీలించారు. అంబులెన్స్ గత కొన్ని నెలలుగా అందిస్తున్న అత్యవసర సేవలు, వైద్య



పరికరాల పనితీరు, వాహనం పరిస్థితి, సంబంధిత రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అత్యవసర సమయంలో ప్రజలకు వైద్య సహాయం అందించడంలో ఆలస్యం జరగకుండా సిబ్బంది విధులకు సమయానికి హాజరుకావాలని, కేసు సమాచారం వచ్చిన వెంటనే స్పందించాలని సూచించారు. కార్యక్రమంలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నిషియన్ ప్రశాంత్, పైలట్ రాకేష్ పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

బోయిన్ పల్లి ప్రభాత వార్త

విశ్వకర్మ ముద్దుబిడ్డ పాలోజి ఆంజనేయులు ఇటీవల కాలంలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న సందర్భంగా వారికి శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం జిల్లా అధ్యక్షులు పాములపర్తి వేణుగోపాల చారి మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయుడిగా విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ ముద్దుబిడ్డ అవార్డు సాధించడం గర్వకారణంగా ఉందని అన్నారు. భవిష్యత్తులో విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ ఉపాధ్యాయులు రాష్ట్ర జాతీయ స్థాయిలో ఉత్తమ మరెన్నో అవార్డులు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం



అధ్యక్షులు పాములపర్తి శ్రీనివాస్చారి కార్యదర్శి కలికోట శ్రీనివాస్ కోశాధికారి కలికోట శివప్రసాద్ కాసర్ల శ్రీనివాస్ కైతోజు ఆనందం ముఖ్య సలహాదారులు రామస్వామి వేణుగోపాల్ రాంప్రసాద్ విశ్వకర్మ బంధువులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రాజన్న సిరిసిల్ల జిల్లా దశాబ్ది వేడుకలు

మర్రిపెల్లిలో కేసీఆర్, కేటీఆర్ చిత్రపటాలకు క్షీ రాభిషేకం

వేములవాడ రూరల్ ప్రభాత వార్త

రాజన్న సిరిసిల్ల జిల్లా ఏర్పడి పదేళ్లు పూర్తవుతున్న సందర్భంగా నేడు వేములవాడ రూరల్ మండలంలోని మర్రిపెల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దశాబ్ది వేడుకలు నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటలకు తెలంగాణ ఉద్యమ రథసారథి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ చిత్రపటాలకు క్షీ రాభిషేకం చేయనున్నారు.బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్షి ్మనరసింహ రావు



ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వేములవాడ రూరల్ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు గోస్కుల రవి తెలిపారు.అనంతరం సిరిసిల్లలో నిర్వహించనున్న జిల్లా ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో మండల, గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు, సర్పంచులు, బీఆర్ఎస్ అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ముఖ్యంగా సామాజిక

మంథని వార్త





బతుకమ్మ వేడుకలకు సౌండ్ బాక్స్ అందించిన మాజీ సర్పంచ్

రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలం లొంక కేసారం మాజీ సర్పంచ్ ఎం.డి మంజూర్ శనివారం గ్రామంలో బతుకమ్మ వేడుకల కోసం సౌండ్ బాక్స్ ప్లేర్ సిస్టం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రజల అవసరాలకు సహకరించే ఇలాంటి కార్యక్రమాలు గ్రామంలో ఐక్యతను పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు, తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి సంస్కృతికి సాంప్రదాయానికి ప్రతిక ఆయన బతుకమ్మ పండుగ అందరి జీవితాల్లో సంతోషం సిరిసంపదలు ఆయురారోగ్యాలు నింపాలని ఆయన కోరుకున్నారు. గ్రామ ప్రజలకు ఉపయోగపడే విధంగా సౌండ్ బాక్స్ ప్లేర్ అందించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాజీ సర్పంచ్ మంజూరుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పంటలను కాపాడేందుకు ఎస్సారెస్పీ నీరు విడుదల

రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాలి

మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్

రామగిరి ప్రభాతవార్త



వర్షాకాల పంటలను కాపాడేందుకు శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు నుంచి శనివారం నీటిని విడుదల చేసినట్లు రామగిరి మండలం తాజా మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ తెలిపారు. రేవెల్లి డిస్ట్రిబ్యూటరీ ద్వారా డీ86, డీ83 కాలువలతో సోమవారం వరకు పంటలకు నీరందుతుందన్నారు.పంటలు చేతికొచ్చే వరకు కృషి చేస్తామని, రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. నీటి విడుదలకు సహకరించిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

చికిత్స కోసం రూ.2.50లక్షల ఎల్ ఓ సి అందజేత

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలంలోని కేశనపల్లి గ్రామానికి చెందిన కలవేన దేవలత అనారోగ్యంతో బాధ పడ ుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతంది. చికిత్సకు అయ్యే ఖర్చుల కోసం మంత్రి శ్రీధర్‌బాబు ద్వారా సి ఎం ఆర్ ఎఫ్ కు దరఖాస్తు చేసుకుంది. దీంతో మంత్రి శ్రీధర్‌బాబు ప్రభుత్వం నుంచి సి ఎం ఆర్ ఎఫ్ కింద రూ.2.50లక్షల ఎల్ ఓ సి మంజూరు చేయించారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్‌లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంత్రి ఆసుపత్రి సహాయకుడు ఈ ఎల్ ఓ సి దేవలత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఎల్ ఓ సి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్‌బాబుకు ఈ సందర్భంగా దేవలత, ఆమె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



శ్రీరామ శ్రీ ఆటో యూనియన్ అధ్యక్షుడిగా కొక్కుల శ్రీనివాస్

గొల్లపల్లి, ప్రభాతవార్త

:మండల కేంద్రంలోని నల్లగుట్ట వద్ద ఉన్న శ్రీరామ శ్రీ ఆటో యూనియన్ నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనియన్ సభ్యుల సమావేశం అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు.యూనియన్ అధ్యక్షుడిగా కొక్కుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా నల్ల కిరణ్, ఉపాధ్యక్షుడిగా దోమల మహేందర్, కోశాధికారులుగా పొన్నం తిరుపతి, గొల్లపల్లి మారుతి, సంయుక్త కార్యదర్శిగా సాంబార్ అర్జున్, గౌరవాధ్యక్షుడిగా చీర్ల గంగయ్య ఎన్నికయ్యారు.నూతన కార్యవర్గ సభ్యులకు యూనియన్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కొక్కుల శ్రీనివాస్ మాట్లాడుతూ, యూనియన్ సభ్యుల



సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. సభ్యుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ యూనియన్ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు .ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి

ధర్మపురి, ప్రభాతవార్త:

గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్, పుష్కరాల ప్రత్యేక అధికారి హనుమంతరావు సూచించారు.శనివారం ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకున్న ఆయనకు దేవస్థానం సంప్రదాయం ప్రకారం పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం అర్చకులు ఆశీర్వచనం అందించగా, దేవస్థానంఈవో శ్రీనివాస్ స్వామివారి ప్రసాదంతో పాటు చిత్రపటాన్ని అందజేసి సన్మానించారు.అనంతరం ఆయన గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై



నీటిపారుదల, దేవాదాయ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. దేవస్థానంలోని శ్రీ ఉగ్రనరసింహస్వామి ఆలయాన్ని, గోదావరి తీరంలోని ఘాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు.

ధర్మపురి వార్త





అఖిల్ జన్మదిన వేడుకల్లో జివిఆర్

మానకొండూర్, ప్రభాతవార్త :

మండలంలోని వెల్ది గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యూత్ నేత ఎండి. అఖిల్ బాబా జన్మదిన వేడుకల్లో శనివారం బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు, మాజీ జెడ్పిటిసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్, మండల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అఖిల్ బాబా ను జీవి రామకృష్ణారావు ఘనంగా సన్మానం చేపట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు రుద్రవరం పద్మా ప్రభాకర్, నూతి శ్రీనివాస్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మునిగల్ల ప్రవీణ్, శాతరాజు యాదగిరి, నెల్లి మురళి, గ్రామ నాయకులు ఎడ్ల మహేందర్ రెడ్డి, గంగారం, వెల్ది శ్రీకాంత్, పప్పు మొండయ్య, ఎండి తాజుద్దీన్, పోచంపల్లి రాజు, వెల్ది శ్రీధర్, పప్పు విజయ్, రామగిరి శంకర్, రుద్రవరం రాజు, పప్పు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైన పూల పండుగ

గొల్లపల్లి, ప్రభాతవార్త:

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పూల పండుగ గొల్లపల్లి మండలవ్యాప్తంగా శనివారం ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైంది. తొలి రోజు మహిళలు, యువతులు సంప్రదాయ దుస్తులు ధరించి గునుగు, తంగేడు, బంతి, చామంతి తదితర రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి గౌరమ్మను భక్తిశ్రద్ధలతో పూజించారు. గ్రామ కూడళ్లలో బతుకమ్మలను ఒకచోట చేర్చి సంప్రదాయ పాటలు పాడుతూ, ఆడిపాడుతూ ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు.తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ వేడుకలుబతుకమ్మ పండుగను తొమ్మిది రోజుల పాటు వివిధ పేర్లతో జరుపుకుంటారు. రెండో రోజు అటుకుల బతుకమ్మ, మూడో రోజు ముద్దపప్పు బతుకమ్మ, నాలుగో రోజు నానబియ్యం బతుకమ్మ, ఐదో రోజు అట్ల బతుకమ్మ, ఆరో రోజు అలిగిన బతుకమ్మ, ఏడో రోజు వేపకాయల బతుకమ్మ, ఎనిమిదో రోజు వెన్నముద్దల బతుకమ్మ, తొమ్మిదో రోజు సద్దుల



బతుకమ్మను ఘనంగా నిర్వహిస్తారు.చివరి రోజున మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మలను ఆడిపాడి, అనంతరం సమీపంలోని చెరువుల్లో నిమజ్జనం చేస్తారు. కుటుంబాలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని గౌరీదేవిని ప్రార్థిస్తారు.ప్రకృతిని ఆరాధిస్తూ, మహిళల ఐక్యతను చాటిచెప్పే బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక వైభవానికి, పూల సంప్రదాయానికి ప్రతీకగా నిలుస్తోంది.

మృతుల కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివిఆర్



మానకొండూర్, ప్రభాతవార్త :

మండలంలోని వెల్ది, పచ్చునూర్ గ్రామంలో మా దాడి రవీందర్ రెడ్డి, ఎండి, షరీఫ్, అంతడుపుల మల్లయ్య ఇటీవల మృతి చెందారు. శనివారం వెల్దిలో మా దాడి శ్రావణ్ రెడ్డిని,ఎండి అఖిల్ బాబా ను, మల్లయ్య కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో పచ్చునూర్ సర్పంచ్ పార్నంది కిషన్, మాజీ జెడ్పిటిసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్, శాతరాజు యాదగిరి, నెల్లి మురళి, రామంచ ప్రవీణ్, మునిగళ్ళ ప్రవీణ్, రుద్రవరం ప్రభాకర్, నూతి శ్రీనివాస్, వెల్ది గంగారం, ఎడ్ల మహేందర్ రెడ్డి, వెల్ది శ్రీకాంత్, పప్పు మొండయ్య, విజయ్, తాజుద్దీన్, శ్రీధర్, రాజు, రామగిరి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

పల్లెల్లో ఎంగిలిపువ్వు బతుకమ్మ సందడి

మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూరు మండలంలోని వివిధ గ్రామాలలో శనివారం ఎంగిలిపువ్వు బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ ప్రారంభంతో పల్లెల్లో పండుగ సందడి నెలకొంది. బతుకమ్మ సంబరాల్లో తొలి రోజైన పెద్ద రామవాస్య ఎంగిలిపువ్వు బతుకమ్మను మహిళలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. తంగేడు, గునుగు, తీరోక్క పువ్వు, రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ దుస్తులు ధరించి మహిళలు వేడుకల్లో పాల్గొన్నారు. పువ్వులను దేవుడిగా పూజించి ఎంగిలిపువ్వు నుండి తొమ్మిది రోజులపాటు మహిళలు ఉత్సాహంతో వేడుకలు జరుపుకుంటూ సద్దుల బతుకమ్మ ను కన్నుల పండుగగా తెలంగాణ ప్రాంతంలో మాత్రమే జరుపుకునే గొప్ప పెద్ద పండుగ బతుకమ్మ వేడుకలు. మండలంలోని వివిధ గ్రామాల్లోని మహిళలు ఒకచోట చేరి బతుకమ్మ పాటలు పాడుతూ, కోలాటాలు ఆడుతూ ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు . అనంతరం బతుకమ్మలను పూజించి,



గ్రామంలోని చెరువులు, నీటి వనరుల వద్ద నిమజ్జనం చేశారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగతో పల్లెలన్నీ పండుగ శోభను సంతరించుకున్నాయి. బతుకమ్మ వేడుకలో మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు, వెల్ది గ్రామ సర్పంచ్ పెంచాల కిషన్ రావు, ఉప సర్పంచ్ రుద్రవరం సాయికుమార్, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్లు, పాలకవర్గ సభ్యులు వేడుకల్లో పాల్గొన్నారు.

సి జె పి నాయకుల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం

ప్రభాత వార్త కోనరావుపేట

ఎస్ఐఆర్ (సార్) పేరుతో దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా నుంచి లక్షలాది ఓట్లను తొలగిస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో, ఓటు హక్కుల పరిరక్షణ కోసం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో సి జె పి నాయకులను అరెస్టు చేయడాన్ని భీమ్ ఆర్మీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్ తీవ్రంగాఖండించారు,ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత ఉండాలని, ప్రతి అర్హుడైన పౌరుడికి ఓటు హక్కు కల్పించాలని ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని ఆయన పేర్కొన్నారు, ఎస్ఐఆర్ ప్రక్రియ ద్వారా అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించబడుతున్నాయనే ఆరోపణలపై కేంద్ర ఎన్నికల సంఘం సమగ్రంగా స్పందించి ప్రజలకు స్పష్టత ఇవ్వాలని చేశారు,సి జె పి ముఖ్య నేతలు అభిజిత్ డిపే్కె , సౌరావ్ దాస్, అశుతోష్, వంటి తదితర నాయకులను మరియు,న్యాయవాదులను అరెస్టులను



తీవ్రంగా ఖండిస్తూ, వారిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ ఆయన డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో నాయకులు బిక్షపతి నరేష్, అమర్ , దాస్,రాజయ్య ,రాజు, వివేక్, తదితరులు పాల్గొన్నారు

ఘనంగా చిన్న బతుకమ్మ

.తిమ్మాపూర్, ప్రభాత వార్త



అక్టోబర్10:తిమ్మాపూర్ మండలం వ్యాప్తంగా చిన్న బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. మహిళలు సాయంత్రం కాగానే అందంగా పేర్చిన బతుకమ్మలతో వీధుల్లోకి వచ్చి గుంపులు గుంపులుగా బతుకమ్మ పాటలతో ఆడారు. ఆడబిడ్డలంతా కలిసి ఆనందంగా గడిపారు. రామకృష్ణ కాలనీ గ్రామంలో సుభాష్ నగర్ వద్ద సర్పంచ్ గుజ్జుల శ్వేత ప్రణీత రెడ్డి వార్డు సభ్యులు కొమ్మర వెంకటరెడ్డి రోడ్డ శ్రీకాంత్ సదుపాయాలు ఏర్పాటు చేశారు.



వైద్య విద్యార్థులు అధైర్య పడొద్దు

మౌలిక వసతులు కల్పిస్తాం .. భవన నిర్మాణాలు పూర్తి చేస్తాం

వైద్య కళాశాలను సందర్శించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: వైద్య విద్యార్థులు అధైర్య పడవద్ద నీ త్వరలోనే మెడికల్ కళాశాల, వసతి గృహాల నిర్మాణాల పూర్తిచేస్తామని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల ప్రభుత్వ వైద్య కళాశాలను సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వైద్య విద్యార్థులతో సమావేశమై కళాశాలలో నెలకొన్న సమస్యలు, మౌలిక వసతుల కొరత, భవన నిర్మాణ పనుల జాప్యంపై చర్చించారు. కళాశాలలో రేకుల షెడ్లలో తరగతులు నిర్వహిస్తుండటంతో ఎదురవుతున్న ఇబ్బందులను విద్యార్థులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అవసరమైన మౌలిక వసతులు లేకపోవడంతో విద్యాభ్యాసానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని



వివరించారు.విద్యార్థుల సమస్యలపై స్పందించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కళాశాల భవన నిర్మాణ పనులు పూర్తవుతున్నాయని తెలిపారు. కళాశాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మంత్రి హామీపై వైద్య విద్యార్థులు సంతృప్తి వ్యక్తం చేశారు.





శ్రీరాంసాగర్ జలాలతో పంటలకు భరోసా

రైతులు ఆందోళన చెందొద్దు.. పంటలు చేతికొచ్చే వరకు కృషి చేస్తాం

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లి నియోజకవర్గ రైతుల పంటలను కాపాడేందుకు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి సాగునీరు విడుదల చేయించినట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలిపారు. శనివారం నిజామాబాద్ జిల్లా పోచంపాడు వద్ద ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేయగా, రేవెల్లి డిస్ట్రిబ్యూటరీ పరిధిలోని డి86, డి83 ప్రధాన కాలువల ద్వారా సోమవారం వరకు పెద్దపల్లి ప్రాంతంలోని పంటలకు నీరు చేరుతుందని చెప్పారు. ఎలినో ప్రభావంతో సాగునీటి సమస్య తలెత్తిన ప్రస్తుత పరిస్థితుల్లో రైతుల పంటలకు నష్టం కలగకుండా ఉండేందుకు ప్రత్యేకంగా చొరవ తీసుకున్నామని వివరించారు. పంటలు కోతకు వచ్చే వరకు రైతులకు అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. రైతులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా సాగునీటిని అవసరానికి అనుగుణంగా వినియోగించుకోవాలని, నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని సూచించారు. సాగునీటి విడుదలకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

అల్ఫోర్స్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు..

రామడుగు, ప్రభాతవార్త :రామడుగు మండలం లోని గోపాల్ రావు పేట గ్రామంలో శనివారం బతుకమ్మ వేడుకలను అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత ఊట్కూరి నరేందర్ రెడ్డి బతుకమ్మను పేర్చి వేడుకలను ఘనంగా ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి కోలాటం బతుకమ్మ ఆటను ఆడి అబ్బురపరిచారు. ఉపాధ్యాయులు విద్యార్థులు బతుకమ్మ డీజే పాటలతో ఆటలు ఆడి ఉర్రూతలూ గించారు. అనంతరం చైర్మన్ నరేందర్ రెడ్డి జమ్మి చెట్టుకు పూజ నిర్వహించి ఉపాధ్యాయులకు జమ్మి ఆకును ఇచ్చి బతుకమ్మ విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.





జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలకు హాజరైన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల పట్టణంలోని పొన్నాల గార్డెన్స్‌లో 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా స్థాయి టోర్నమెంట్ మరియు సెలక్షన్స్-2026-27 కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న అండర్-14, అండర్-17 బాలబాలికల బాక్సింగ్, తైక్వాండో,కరాటే పోటీలకు జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ గారు హాజరై పోటీలను ప్రారంభించి, క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ గారు మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర, జాతీయ స్థాయిలో జగిత్యాల జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని క్రీడాకారులకు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డి సి సి అధ్యక్షులు గజంగి నందయ్య మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ కౌన్సిలర్ లు దుమాల రాజ్ కుమార్ ప్రశాంత్ రావు, జుంబర్తి రాజ్ కుమార్,టెక్నికల్ శ్రీను బాబు కరాటే చైర్మన్ లింగయ్య కరాటే ప్రధాన కార్యదర్శి అరుముల్ల పవన్ ఎస్ జి ఎఫ్ కార్యదర్శి చక్రధర్ రావు నల్ల నవీన్ సంతోష్ సంపత్ గోదావరిఖనీ శ్రీనివాస్ నాయకులు చందా పృథ్వీ ,శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక,న్యాయ సేవలకు గుర్తింపు...

న్యాయవాది మామిడల పాండు రంగ విఠల్ కు అరుదైన గౌరవం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది మామిడాల పాండు రంగ విఠల్ కు న్యాయవాద వృత్తిలో విశేష సేవలతో పాటు పలు ట్రస్టులకు అందించిన సేవలను గుర్తిస్తూ చెన్నై లోని కృష్ణ గానసభ ఆడిటోరి యంలో శనివారం జరిగిన సోషల్ లీడర్స్ , విజనారీస్ కాంక్లేవ్ 2026 లో డాక్టరే ట్‌ను ప్రదానం చేశారు. యు నైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ డైరెక్టర్ డా: కె.వెంకటేశన్ చేతుల మీదుగా ఆయన డాక్టర్ ను అందుకున్నారు.న్యాయవాద వృత్తితో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొంటున్న పాండురంగ విఠల్‌కు డాక్టరేట్ లభించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.





కొండగట్టు అంజన్న ఆలయంలో చందనోత్సవానికి భారీ ఏర్పాట్లు చేస్తాం

శ్రీస్వామి వారి సేవలో దేవాదాయ శాఖ కమీషనర్ హన్మంతరావు

మల్యాల,ప్రభాతవార్త: తెలంగాణలోనే ప్రముఖ పుణ్యక్షేత్రమైన మల్యాల మండలం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారికి వచ్చే నవంబర్ 15 నుండి 20 వరకు చందనోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేస్తామని దేవదాయ శాఖ కమిషనర్ ఎం,హనుమంతరావు అన్నారు, శనివారం ఆయన కుటుంబ సమేతంగా కొండగట్టుకు వచ్చి శ్రీ స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఆలయ అధికారులు అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు, శ్రీ స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు జరిగిన అనంతరం ప్రధాన అర్చకులు, అర్చకులు ఆయనకు వేద మంత్రోచ్చారణలతో తీర్థ ప్రసాదాలు అందించి స్వామివారి ఆశీర్వచనం అందజేశారు, అనంతరం మీడియాతో మాట్లాడుతూ, టిటిడి మంజూరు చేసిన రూ 35,19 కోట్ల నిధులతో కొండగట్టులో 96 గదుల ధర్మసత్రం, దీక్ష విరమణ మండపం నిర్మాణానికి సంబంధించిన టెండర్ ప్రక్రియ పూర్తయిందని త్వరలో పనులు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నాయని, అంతేకాకుండా, కొండగట్టు అంజన్న ఆలయంలో 60 ఏళ్ల అనంతరం వచ్చే నవంబర్ నెలలో శ్రీ స్వామివారికి చందనోత్సవ కార్యక్రమాన్ని భారీ ఎత్తున అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, ఉత్సవాలకు తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగు ఏర్పాట్లు కల్పించేందుకుగాను అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు, కార్యక్రమంలో ఆలయ ఈవో అంజన రెడ్డి, ఏఈవో హరిహరనాథ్, సూపర్డెంట్ సునీల్, టెంపుల్ ఇన్స్పెక్టర్ అశోక్, ప్రధాన అర్చకులు జితేంద్ర ప్రసాద్ ,చిరంజీవి, మారుతి ప్రసాద్, తన ఆచార్యులు కపిందర్ తో పాటు అర్చకులు పాల్గొన్నారు

రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలకు

రైజింగ్ సన్ విద్యార్థిని సహస్ర

జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభతో రాష్ట్రస్థాయికి ఎంపి క

విద్యార్థినిని అభినందించిన పాఠశాల యాజమాన్యం

పెద్దపల్లి, ప్రభాతవార్త: రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ నెట్‌బాల్ పోటీలకు రైజింగ్ సన్ పాఠశాల విద్యార్థిని సహస్ర ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు తగురం తిరుపతి తెలిపారు. సెప్టెంబర్ 30న పాఠశాల ప్రాంగణంలో జిల్లా నెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో సహస్ర ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు పేర్కొన్నారు. ఆసిఫాబాద్‌లోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో ఈ నెల 10 నుంచి 12వ తేదీ వరకు జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో ఆమె పాల్గొననుంది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సయీద్ అహ్మద్, ప్రధానోపాధ్యాయుడు హకీమ్ ఖాన్ సహస్రను అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ సత్తా చాటి పాఠశాలకు, పెద్దపల్లి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

